Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

విలేఖర్లు కావలెను

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో జిల్లాలు,నియెజకవర్గాలు మండలాల వారీగా " సత్యమేవ జయతే " తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను

ఆసక్తి ఉన్నవారు ఈ నెంబర్ కి సంప్రదించగలరు

J.BHASKER
Managing Director
PH ; 9398191920

P.AARYA NAYAK
Joint MBNR District Bureau
PH ; 9281116767

SHADNAGAR

సంపుటి : 01 సంచిక : 169 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం 28-06-2025 పేజీలు :12 వెల :2/-

# దుండిగల్ మున్సిపాలిటీ లో
# టౌన్ ప్లానింగ్ విభాగం ఉన్నట్టా..? లేనట్టా...?

-అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారిణి అండదండలు...!
-అనుమతులకు మించి అక్రమ అంతస్తులు...
- పట్టించుకోని పట్టణ ప్రణాళిక విభాగం...
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి..
- పత్తాలేని టాస్క్ ఫోర్స్, విజిలెన్స్ టీం..






గండిమైసమ్మ,టెక్ మహీంద్రా ఎదురుగ.



గండిమైసమ్మ ప్రగతి మోడల్ హై స్కూల్ సమీపంలో.

**సత్యమేవ జయతే, జూన్ 27, కుత్బుల్లాపూర్ ప్రతినిధి :-**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలను చూస్తుంటే ఇక్కడ టౌన్ ప్లానింగ్ విభాగం ఉన్నట్టా...? లేనట్టా..? అనే అనుమానం కలుగుతుంది.
పల్లికాయంత పర్మిషన్లు పొంది నిమ్మ కాయంత నిర్మాణాలు చేపడుతున్నా వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు . కొన్ని రెసిడెన్షియల్ అనుమతులు పొంది కమర్షియల్ నిర్మాణాలు చేపడితే, మరికొన్ని స్టిల్ట్ ం 02 పర్మిషన్ పొంది స్టిల్ట్ ం 4,5,6 అంతస్థుల వరకు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంకొన్ని సెల్లార్లతో కూడిన భారీ అక్రమ భవన నిర్మాణాలు చేపడితే, మరికొన్ని భారీ అక్రమ వాణిజ్య షెడ్లు నిర్మిస్తున్నారు.ఇంకొన్ని పాత భవనాలపై కొత్త అక్రమ అంతస్థులు నిర్మిస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మున్సిపాలిటీ పరిధిలో కోకొల్లలు. ఎటుచూసినా అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తాయి. ఇంతా జరుగుతున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తిచూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కార్యాలయంలో కుర్చీలకే పరిమితమై క్షేత్రస్థాయిలో సరియైన పర్యావేక్షణ లేక "కానరాని కమిషనర్, టీపీఓలు" అంటూ స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక స్పెషల్ టాస్కఫోర్స్, విజిలెన్స్ లాంటి బృందాలు పత్తా లేకుండా పోవటంతో ఆకాశాన్నంటే అహర్న్యాలు బహుళ అంతస్థులతో దర్శనమిస్తున్నాయి.
ఇక్కడి అక్రమ నిర్మాణాలపై పలు వార్త పత్రికల్లో, టీవీ చానెళ్ళల్లో వార్తా కథనాలు వెలువడుతున్నా, నేరుగా ఫిర్యాదులు అందుతున్నా సంబంధిత మున్సిపల్ కమీషనర్, టీపీవో, సంజునా తూ..తూ.. మంత్రంగా నోటీసులు జారిచేస్తూ చేతులు దులుపుకుకోవడం పరిపాటిగా మారింది. ఈ టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరు చూస్తుంటే నవ్వి పోదురుగాక నాకేమి సిగ్గన్నట్లు తయారైందని పలువురు స్థానిక మేధావులు ఆరోపిస్తున్నారు. దానికి ప్రధాన కారణం ఇక్కడి కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు, అవినీతి అధికారులు, సిబ్బంది కలిసి అక్రమ నిర్మాణాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రోత్సహిస్తూ తిలా పాపం తలా పిడికెడు' (దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నట్లు) అన్న చందంగా ఎవరి వాటాలు వారు పంచుకుంటూ అందినకాడికి రెండుచేతుల దండుకుంటున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ భవన నిర్మానాలకు లోపల వైపు పనులు పూర్తి కాకముందే వెలుపల వైపు తొందరగా పనులు పూర్తిచేసి వైట్ పెయ్యింట్ వేసుకోమనీ, ఆ తర్వాత అంతా మేము చూసుకుంటామని ఉచిత సలహాలు ఇస్తూ అన్నీ తామై నడిపిస్తున్నారు కొందరు అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది. అక్కడ ఏడుకొండల "తిరుపతి" వెంకన్న స్వామిని దర్శించుకోకపోయినా పర్వాలేదేమో కానీ, ఇక్కడి టౌన్



మల్లంపేట్ నుండి బీసీ కాలనీ వెళ్లే రోడ్ లో.



గండిమైసమ్మ ప్రగతి మోడల్ హై స్కూల్ సమీపంలో.



మల్లంపేట్ బాలాజీ ఎంక్లీవ్ లే ఔట్ లో.



గండిమైసమ్మ ప్రగతి మోడల్ హై స్కూల్ సమీపంలో.

ప్లానింగ్ అధికారులను (తిరుపతి ని) మాత్రం ప్రసన్నం చేసుకోవాల్సిందే, లేదంటే నోటీసులు, చర్యలపేరుతో పట్టపగలే చుక్కలు చూపిస్తారు అంటున్నారు సదరు అక్రమ నిర్మాణదారులు. వారికి ముట్టాల్సిన ముడుపులు ముదితేచాలు... పర్మిషన్లకు పాతరేస్తారు, నిబంధనలకు నీళ్ళోదులుతారు. అప్పుడు ఎలాంటి అక్రమమైనా సక్రమమైపోతుంది అంటున్నారు స్థానిక సామాజిక వేత్తలు. అక్రమ నిర్మాణాలపై హైకోర్టు పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులపై మొట్టికాయలు వేస్తున్నప్పటికీ, ఎలాంటి అవినీతి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించి ప్రభుత్వా ఆదాయానికి పాటుపడాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు సూచించినప్పటికీ... ఆ మాటలన్నీ (చెవిటోడిముందు శంఖం ఊదినట్లే) ఇలాంటి



బాచుపల్లి నుండి మల్లంపేట్ మెయిన్ రోడ్ లో



డి పోచంపల్లిలో.



చర్చి గాగిలాపూర్ రోడ్ నెంబర్ వన్ లో

అవినీతి అధికారుల పని తీరు ముందు నీటి మూటలే అవుతున్నాయి. వీరికి ప్రభుత్వం ద్వారా వచ్చే జీతభత్యాలకన్నా అక్రమ నిర్మాణాల ద్వార వచ్చే ఆదాయమే అధికమన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాంటి అవినీతి అధికారుల వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారిగా గండిపడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్న అవినీతి అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టి, అక్రమనిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. ఏం జరుగుతుందో వేచి చూడాలిమరి..



సారె గూడెం లో



గండిమైసమ్మ ప్రగతి మోడల్ హై స్కూల్ సమీపంలో.

Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 169 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం 28-06-2025 పేజీలు :12 వెల :2/-

విలేఖర్లు కావలెను

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో
జిల్లాలు,నియోజకవర్గాలు
మండలాల వారీగా
" సత్యమేవ జయతే "
తెలుగు దినపత్రికకు
రిపోర్టర్లు కావలెను

ఆసక్తి ఉన్నవారు ఈ నెంబర్ కి సంప్రదించగలరు

J.BHASKER
Managing Director
PH ; 9398191920

P.AARYA NAYAK
Joint MBNR District Bureau
PH ; 9281116767

SHADNAGAR

## చావుకబురు చల్లగా.. ముంచుకొస్తున్న

# మరో ముప్పు..

## మరో మహమ్మారి మరింత డేంజర్.!



కరోనా విలయాన్ని ఈ ప్రపంచం మరిచిపోలేదు. మానవాళికి మరణశాసనం లిఖించిన ఘోరకలి ఆ వైరస్. అందుకే అప్పుడప్పుడూ కొత్త వైరస్‌లు బయటపడ్డప్పుడల్లా ప్రపంచం ఉలిక్కిపడుతోంది. ప్రమాదమేమీ లేదని తెలిశాకే ఊపిరిపీల్చుకుంటోంది. వైరస్‌ల పుట్టినింట్లో ఇప్పుడు అలాంటి మహమ్మారే బయటపడింది. యావత్ ప్రపంచాన్నీ భయపెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద విలయాన్ని సృష్టించింది కరోనా వైరస్. మనుషుల జీవితాల్ని, ఆర్థికవ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేసిందా మహమ్మారి. ఆ షాక్‌నుంచి ప్రపంచం ఇంకా తేరుకోకముందే.. చావుకబురు చల్లగా చెప్పింది చైనా. గబ్బిలాల్లో 22 కొత్త వైరస్‌లను గుర్తించారు ఆ దేశ శాస్త్రవేత్తలు. వీటిలో కొన్ని ప్రాణాంతక వైరస్‌లకు దగ్గరగా ఉండటం అందరికీ ఆందోళన కలిగిస్తోంది.

2



## వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే

### ఏఐ హ్యాకథాన్‌లో సీఎం చంద్రబాబు

- గుంటూరులో ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025
- హాజరైన సీఎం చంద్రబాబు
- టెక్నాలజీ వినియోగంపై ఆసక్తికర ప్రసంగం

**ఆంధ్రప్రదేశ్ :** టెక్నాలజీ సాయంతో ఆంధ్రప్రదేశ్‌ని నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసులకు పిలుపినిచ్చారు. టెక్నాలజీతో దర్యాప్తు ఎలా చేయాలో వివేకా హత్య కేసే ఉదాహరణ అని చంద్రబాబు చెప్పారు. గుంటూరు ఆర్వీఆర్ అండ్ జేసీ కాలేజీలో నిర్వహించిన ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. నేరాల కట్టడికి, వేగవంతమైన దర్యాప్తునకు పోలీస్ విభాగం టెక్నాలజీని వినియోగించుకునే అంశంపై ఈ హ్యాకథాన్ ఏర్పాటు చేసింది. ఏపీ పోలీస్ విభాగం, అమెరికాకు చెందిన 4 సైట్ ఏఐ సంస్థలు ఈ హ్యాకథాన్ నిర్వహించాయి. ఈ హ్యాకథాన్ లో 160కు పైగా టీములు పాల్గొన్నాయి. ఈ టీములతో సీఎం చంద్రబాబు కొద్ది సేపు ముచ్చటించారు. పోలీస్ విభాగంలో టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఎలాంటి సేవలు అందించవచ్చు... పనితీరును ఏ విధంగా మెరుగుపరుచుకోవచ్చునే అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు. హ్యాకథాన్ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రసంగించారు. "రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది. శాంతి

మిగతా 2లో

## కొండాపూర్ మండల కేంద్రంలో చెలరేగుతున్న మట్టి మాఫియా





**కొండాపూర్ మండల కేంద్రంలోని కొండాపూర్ చెరువులో నుంచి సారవంతమైన నల్ల బంగారాన్ని హైదరాబాద్ శివారులోని దుండిగల్ వంటి ప్రాంతాలకు టిప్పర్లతో తరలిస్తున్న ప్రైవేట్ వ్యక్తులు. -టిప్పర్లను సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పజెప్పిన మండల రెవెన్యూ ఆఫీసర్ బి. అశోక్**



సత్యమేవ జయతే- కొండాపూర్ కొండాపూర్ మండల కేంద్రంలో నుండి కొన్ని రోజులుగా మట్టి మాఫియా చెలరేగుతుంది. రెవెన్యూ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా అలియాబాద్ లోని జాన్మియా పొలంలోకి మట్టి కొడుతున్నామని పర్మిషన్ తీసుకొని ఇష్టానుసారంగా కొండాపూర్ చెరువులోని మంచి సారవంతమైనటువంటి మట్టిని హైదరాబాద్ శివారులోని దుండిగల్ వంటి ప్రాంతాలకు ఈ మట్టిని తరలిస్తున్నారు.కానీ ప్రస్తుతం కొండాపూర్ మండలంలో ఉన్నటువంటి తహసిల్దార్ సాదా సీదా ఆఫీసర్ కాదు అతనొక స్టేట్ ఎం ఆర్ ఓ, తహసిల్దార్ కు ఉండే ప్రతి ఒక్క బాధ్యతలను కొండాపూర్ మండలం కు ఎమ్మార్వో ఆఫీస్ లో బాధ్యతలు స్వీకరించిన రోజు నుండే మీ సేవలు ఏ విధంగా పనిచేస్తున్నాయని తనిఖీలు చేస్తూ, మీ సేవలు అన్నింటిలో డిజిటల్ బోర్డులు పెట్టాలని మీసేవ నిర్వాహకులకు సలహాలు సూచనలు ఇస్తూ, అదేవిధంగా అదేవిధంగా ప్రతి గ్రామంలో రేషన్ షాపు లను తనిఖీలు నిర్వహిస్తూ రేషన్ డీలర్లకు సలహాలు సూచనలు చేస్తూ భూ సమస్యలను పరిష్కరించడంలో తనదైన శైలిలో ఒక రికార్డులు సృష్టించిన ఏకైక గవర్నమెంట్ ఆఫీసర్ ఎమ్మార్వో బి అశోక్ మండలంలో తనకంటూ ఒక రికార్డును సృష్టిస్తున్న వ్యక్తి కొండాపూర్ తాహసిల్దార్ బి. అశోక్ కుమార్. ముల్లును ముల్లుతోనే తీయాలి అని అంటారు. కాబట్టి మన కొండాపూర్ తాసిల్దార్ అశోక్ కుమార్ అదే పని చేశారు. పర్మిషన్ ఇచ్చిన నుండి మట్టి ఎక్కడికి వెళ్తుందో ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుని ఒక ఎమ్మార్వో అంటే ఏంటో అని నిరూపించాడు. వెంటనే రెవెన్యూ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న ఆ టిప్పర్లను సీజ్ చేసి మండల కేంద్రంలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్కు ఆ టిప్పర్లను తరలించి చట్టం ఎవరికి చుట్టం కాదు, చట్టం దృష్టిలో అందరూ సమానం అనే విధంగా అందరికీ అర్థమయ్యే విధంగా తెలియజేశారు. అదేవిధంగా తనకి సహకరించిన గ్రామస్తులకి తాజా మాజీ సర్పంచ్ కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మా సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక ద్వారా కొండాపూర్ తాహసిల్దార్ బి అశోక్ కుమార్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నాము జైహింద్.

## చట్టం దృష్టిలో అందరూ సమానులే

**-చట్టానికి ఎవరు చుట్టాలు కాదు**
**-లైసెన్సులు లేకుండా వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది.**
**-కొండాపూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రెండో రోజు నుంచే తనదైన శైలిలో బాధ్యత యుతంగా పనిచేస్తున్న ఎస్సై శ్రీమతి కోలా సోమేశ్వరి.**




**సత్యమేవ జయతే- కొండాపూర్** చట్టం దృష్టిలో అందరూ సమానులే చట్టం ఎవరికి చుట్టం కాదని కొండాపూర్ నూతన ఎస్సై శ్రీమతి కోలా సోమేశ్వరి శుక్రవారం వాహనాల తనిఖీలో భాగంగా తెలిపారు. కొండాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైసెన్సులు లేకుండా ఎవరు కార్లు నడిపిన బైకులు నడిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు ఎంతటి వారైనా వదిలేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. అదేవిధంగా కొండాపూర్ మండలంలో శాంతి భద్రత పర్యవేక్షణలో భాగంగా బాధ్యత విధంగా పనిచేస్తామని ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలిగిన పోలీస్ స్టేషన్కు వచ్చి తమ సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చని అందరికీ అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# చావుకబురు చల్లగా..

# ముంచుకొస్తున్న మరో ముప్పు..

చైనాలోని గబ్బిలాల్లో 22 కొత్త వైరస్‌లను శాస్త్రవేత్తలు గుర్తించారు. గబ్బిలాలైనా జనవాసాల్లో ఉండే జీవులే కావటంతో వాటి ద్వారా పశువులు, మనుషులకు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందంటున్నారు. 2017 నుంచి 2021 మధ్య చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో 142 గబ్బిలాల కిడ్నీ కణజాలంలో 22 వైరస్‌లను గుర్తించారు. జన్యుపరంగా ఈ వైరస్‌లలో రెండు.. ప్రాణాంతకమైన హెండ్రా, నిపా హెనిపా వైరస్‌లకు దగ్గరగా ఉన్నాయి.
వైరస్‌లు గుర్తించిన గబ్బిలాలు గ్రామీణ ప్రాంతాల్లోని పండ్ల తోటల దగ్గర నివసిస్తున్నాయి. ఈ గబ్బిలాల మూత్రం ద్వారా హెనిపా వైరస్‌లు వ్యాప్తి చెందే అవకాశం ఉందంటున్నారు శాస్త్రవేత్తలు. గబ్బిలాల ద్వారా కలుషితమైన పండ్లను మనుషులు, జంతువులు తింటే.. వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం ఉందంటున్నారు. ఇంతకుముందు తెలియని రెండు కొత్త వైరస్‌లకు.. యునాన్ బ్యాట్ హెనిపావైరస్ వన్, టూ అని పేరు పెట్టారు. కొత్తగా గుర్తించిన యునాన్ బ్యాట్ వైరస్‌లు.. ప్రమాదకరమైన హెనిపావైరస్‌ల వైరస్‌లతో 52 నుంచి 57 శాతం జన్యువుని పంచుకుంటాయి. అందుకే కొత్త వైరస్‌లు కలవరపెడుతున్నాయి. గబ్బిలాలు పండ్లు, కూరగాయలను తినడం వల్ల వాటి నుంచి వైరస్ వ్యాప్తి చెందుతుంది. అలాగే గబ్బిలాల మూత్రం నుంచి కూడా ఈ వైరస్ మానవులకు వ్యాప్తి చెందే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. వీటివల్ల ఇంకా తీవ్రమైన వ్యాధులు సోకి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందంటున్నారు. ఈ కొత్త వైరస్‌లు మానవ శరీరంలోకి ప్రవేశించిన తర్వాత ప్రాణాంతక వ్యాధులుగా మారతాయి. నిపా వంటి వైరస్ ఒకసారి శరీరంలోకి ప్రవేశించాక మెదడు పనితీరుకు తీవ్ర నష్టం కలిగించడమే కాదు, శ్వాస ప్రక్రియని కూడా ప్రభావితం చేస్తుంది. ఇది కొన్ని గంటల్లోనే మరణాలకు దారితీసే ప్రమాదం ఉంది. శాస్త్రవేత్తల అధ్యయనంలో ఒక కొత్త పరాన్నజీవితో పాటు రెండు కొత్త బాక్టీరియా జాతులను కూడా కనిపెట్టారు. గబ్బిలాలలో అధ్యయనం చేయని కణజాలాల్లో.. చాలా మైక్రోబియల్ థ్రెట్స్ పొంచిఉన్నాయని తాజా పరిశోధనతో తేలింది. వీటి ద్వారా జెనోటిక్ ట్రాన్స్‌మిషన్ జరిగే అవకాశం ఉందంటున్నారు శాస్త్రవేత్తలు. కరోనా పీడకల తర్వాత మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరమున్నా.. గబ్బిలాల వైరస్‌ల విషయం ప్రపంచానికి మరో ప్రమాద హెచ్చరికగా మారింది. ఈ వైరస్‌లు వేగంగా వ్యాపిస్తే ప్రపంచం మరో మహమ్మారితో తలపడాల్సి వస్తుందని భయపడుతున్నారు.

# వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే

భద్రతలు కంట్రోల్లో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు కూడా శాంతి భద్రతలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చానని స్పష్టం చేశారు. దీనికి పోలీస్ శాఖ సమర్థవంతంగా పని చేయాలి. గతంలో మాదిరి కాకుండా పోలీసుల పనితీరు మారాలి. సహజంగా పోలీసులు పాత పద్ధతులను అవలంభిస్తారు. కానీ ఏపీ పోలీసులు టెక్నాలజీ అవసరాన్ని గుర్తించి ఈ రకమైన హ్యాకథాన్ ఏర్పాటు చేయడం సంతోషం. పోలీసులు తమ దర్యాప్తులో టెక్నాలజీని విరివిగా వినియోగించాలి. వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు. నారాసుర రక్త చరిత్ర అంటూ విమర్శించారు. కానీ సీబీఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్ వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ వాళ్లు మారలేదు. మాజీ సీఎం అయ్యిండి తెనాలిలో రౌడీ షీటర్లకు సంఘీభావం తెలిపారు.
ఇటీవల పల్నాడు జిల్లాలో పర్యటనలో ఏం జరిగిందో అందరూ చూశారు. తప్పులు చేసి బుకాయిస్తున్నారు. ఇలాంటి బుకాయింపులను తిప్పికొట్టాలంటే టెక్నాలజీని ఉపయోగించక తప్పదు" అని సీఎం స్పష్టం చేశారు.
ప్రభుత్వంలో టెక్నాలజీని వినియోగిస్తున్నామని.. పోలీస్ విభాగం కూడా సాంకేతిక అందిపుచ్చుకుంటోందని.. దానికి ఈ హ్యాకథాన్ నిర్వహణే నిదర్శనమన్నారు. "వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టెక్నాలజీ ద్వారా సేవలు అందించడమే కాదు... పాలనలో జవాబుదారీతనం పెరుగుతుంది. డ్రోన్లను... సీసీ టీవీ కెమెరాలు అన్ని చోట్లా పెడుతున్నాం. రౌడీలు గొడవ చేస్తే... ఆధారాలతో వారి చొక్కా పట్టుకునే పరిస్థితి తెస్తాం. ఇష్టానుసారంగా గంజాయి అమ్ముతాం, సేవిస్తాం, పండిస్తాం అంటే కుదరదు... తాటతీస్తాం. ఆడబిడ్డలను గొడవ చేస్తాం... అత్యాచారాలను చేస్తాం అంటే కుదరదు. ఏఐ లేనప్పుడే కంట్రోల్ చేశాం... ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది... ఆధారాలు చాలా సులువుగా లభిస్తాయి. తప్పు చేస్తే... ప్రభుత్వం ఏం చేయాలో అది చేసి చూపిస్తాం. యువత టెక్నాలజీతో లబ్ధి పొందాలి. గతంలో ఐటీని ప్రమోట్ చేశాం. ఇప్పుడు క్వాంటం వ్యాలీ ద్వారా తెలుగు సత్తాను చాటబోతున్నాం. అమెరికాలో సిలికాన్ వ్యాలీ... ఇక్కడ క్వాంటం వ్యాలీ. వర్క్ లోకల్లీ... థింక్ గ్లోబల్లీ... యాక్ట్ గ్లోబల్లీ అనే విధంగా ప్రస్తుతం ప్రపంచం రూపాంతరం చెందుతోంది" అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో అగ్రస్థానంలో నిలబెడతామని, గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. పర్యాటక రంగం రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ ఛేంజర్ వంటిదని, అందుకే ఈ రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్‌లో శుక్రవారం జరిగిన గ్లోబల్ ఫర్ సస్టైయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ) టూరిజం కాన్‌క్లేవ్‌లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తు మొత్తం పర్యాటక రంగానిదే అని, అన్ని 'ఇజం'ల కన్నా టూరిజమే గొప్పదని తాను దశాబ్దాల క్రితమే చెప్పిన మాట ఇప్పుడు నిజమవుతోందని చంద్రబాబు అన్నారు. "వ్యవసాయం, ఐటీ, తయారీ రంగాల కన్నా ఎక్కువగా ఉద్యోగాలు కల్పించే సత్తా ఒక్క పర్యాటక రంగానికే ఉంది. ఈ రంగం 20 శాతం వృద్ధి సాధించగలదు. పెట్టుబడులను ఆకర్షించేలా, ప్రజలకు ఆరోగ్యం, సంపద, ఆనందాన్ని పంచేలా 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' నినాదంతో ముందుకు వెళ్తున్నాం," అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలం సహా అనేక పుణ్యక్షేత్రాలు, వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, కోనసీమ అందాలు, హార్సిలీ హిల్స్ వంటివి ఏపీకి గొప్ప ఆకర్షణలని ఆయన పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టును కూడా చేపడుతున్నట్లు తెలిపారు.

**పెట్టుబడులకు రెడ్ కార్పెట్**

రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు అత్యంత వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. "అనుమతుల కోసం ఒక్క గంట కూడా వృథా కానివ్వం. రియల్ టైంలో అనుమతులు ఇచ్చేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నాం. మా ప్రభుత్వంలో అవినీతికి తావులేదు, కేవలం పారదర్శకత, జవాబుదారీతనం మాత్రమే ఉంటాయి," అని ఆయన స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలతో పాటు అనేక ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3 వేల హోటల్ గదులు ఉండగా, రాబోయే నాలుగేళ్లలో ఈ సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.

**టూరిజం సలహాదారుగా బాబా రామ్‌దేవ్**

ఈ సందర్భంగా, రాష్ట్రంలో వెల్‌నెస్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు పర్యాటక సలహాదారుగా వ్యవహరించాలని బాబా రామ్‌దేవ్ ను చంద్రబాబు కోరారు. "యోగా ద్వారా ప్రజల్ని మీరు ఎలా ప్రభావితం చేశారో, అదే విధంగా ఏపీ పర్యాటక రంగానికి బ్రాండింగ్ చేసి పెట్టుబడులు తీసుకురావాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. మదనపల్లిలో ఏర్పాటు చేయబోయే వెల్‌నెస్ సెంటర్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని కోరారు.

**గత అనుభవంతో భవిష్యత్ ప్రణాళిక**

మూడు దశాబ్దాల క్రితం తాను ఐటీ రంగాన్ని ప్రోత్సహించినప్పుడు ఎవరూ నమ్మలేదని, కానీ ఇప్పుడు దాని ఫలాలను తెలుగువారే ప్రపంచవ్యాప్తంగా అందుకుంటున్నారని చంద్రబాబు గుర్తుచేశారు. "అప్పుడు ప్రతి కుటుంబంలో ఒక ఐటీ నిపుణుడు ఉండాలని అన్నాను. ఇప్పుడు 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనే నినాదాన్ని ఇస్తున్నాను. ఈ లక్ష్యం కూడా త్వరలోనే నెరవేరుతుంది. ఏపీలో మీ పెట్టుబడి సురక్షితం.
ఇదే సరైన సమయం, ఇప్పుడు కాకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. త్వరలో అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని విస్తృతంగా అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ పౌరసేవలన్నీ వాట్సాప్ ద్వారానే అందిస్తామని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని ఆయన హామీ ఇచ్చారు.

# మావోయిస్టుల ఆరోపణలపై మంత్రి సీతక్క స్పందన

ఆదివాసీల హక్కుల విషయంలో మావోయిస్టులు చేసిన ఆరోపణలపై తెలంగాణ మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తాను ఎన్నడూ మరచిపోలేదని, ఆదివాసీల పక్షాన నిలబడతానని ఆమె స్పష్టం చేశారు. ములుగులో విలేకరులతో మాట్లాడిన ఆమె, మావోయిస్టులు తనపై చేసిన విమర్శలను ఖండించారు. ఎవరైనా సరే వాస్తవాలు మాట్లాడాలని మావోయిస్టులకు పరోక్షంగా హితవు పలికారు.
వివాదాస్పదంగా మారిన జీవో నంబర్ 49ను తాను వ్యతిరేకించిన విషయాన్ని మంత్రి సీతక్క గుర్తుచేశారు. "ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే జీవో 49ను నేను వ్యతిరేకించాను. ఈ విషయంపై మా పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశమై చర్చించాను. అడవిలో ఆదివాసుల జోలికి వెళ్లవద్దని, వారిని ఇబ్బంది పెట్టవద్దని నేను, మరో మంత్రి కొండా సురేఖ కలిసి అటవీశాఖ అధికారులకు చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం" అని ఆమె వివరించారు. కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అధికారులు మాత్రమే నిబంధనలు అతిక్రమిస్తున్నారని, మిగతా వారెవరూ ఆదివాసీలను ఇబ్బంది పెట్టడం లేదని ఆమె తెలిపారు.
అంతకుముందు, మావోయిస్టులు మంత్రి సీతక్కకు ఒక లేఖ రాశారు. ఒకప్పుడు ఉద్యమంలో పనిచేసిన సీతక్క, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉండి ఆదివాసీల హక్కులను గాలికొదిలేశారని ఆరోపించారు.
రాష్ట్రంలో ఆదివాసీల హక్కుల ఉల్లంఘనకు ఆమెదే పూర్తి బాధ్యత అని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా, కుమురం భీమ్ జిల్లాలో 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించేందుకు ప్రభుత్వం జీవో 49ను తీసుకొచ్చిందని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేందుకే ఈ జీవోను రూపొందించారని విమర్శించారు. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి తన వైఖరిని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పాలనలో జూరాల

# ప్రాజెక్ట్‌కు గ్రహణం : కెటిఆర్

**హైదరాబాద్ :** సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఈ చేతకానితనం వల్లే నిన్న జూరాలకు, నేడు మంజీరాకు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గత మార్చి 22న స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం మంజీరా బ్యారేజీని పరిశీలించి, దాని భద్రతపై ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.
ఆ నివేదికను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరమని మండిపడ్డారు. ఊహించని వరద ప్రవాహం కారణంగా మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, మంజీరా బ్యారేజీపై కూడా వరద ఒత్తిడి పెరిగి పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని, అప్రాన్ కొట్టుకుపోయిందని, స్పిల్‌వే దెబ్బతిన్నదని ఎస్డీఎస్ఓ నివేదిక స్పష్టంగా హెచ్చరించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం దారుణమని విమర్శించారు. ఎన్డీఎస్‌ఏ నివేదిక ఇచ్చినా మేడిగడ్డ మరమ్మతులు చేపట్టకపోవడం, ఇప్పుడు ఎస్డీఎస్ఓ హెచ్చరించినా మంజీరాను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వానికి, దుర్మార్గపు వైఖరికి నిదర్శనమని కేటీఆర్ నిప్పులు చెరిగారు. "మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్ల పగుళ్లపై నానా యాగీ చేసిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. ఇప్పుడు మంజీరా పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులపై కక్ష గట్టి, చిన్నపాటి మరమ్మతులు కూడా చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. రానున్న రోజుల్లో ఎగువ నుంచి మంజీరాలోకి వరద ఉద్ధృతి పెరిగితే బ్యారేజీ మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారని కేటీఆర్ తెలిపారు.
ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు పక్కనపెట్టి మేడిగడ్డ, మంజీరా బ్యారేజీలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం రాజకీయ కక్ష సాధింపులతో కాలం గడుపుతూ తాగు, సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తే సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర క్షమించదని కేటీఆర్ హెచ్చరించారు. చివరగా ఆయన 'జై తెలంగాణ' అని తన ప్రకటనను ముగించారు.
జూరాల ప్రాజెక్టు ఘటన జరిగి ఒక్కరోజు కూడా గడవకముందే, ఇప్పుడు హైదరాబాద్ జంట నగరాల దాహార్తిని తీర్చే మంజీరా బ్యారేజీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఈ చేతకానితనం వల్లే నిన్న జూరాలకు, నేడు మంజీరాకు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని ఆయన ఆరోపించారు. గత మార్చి 22న స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం మంజీరా బ్యారేజీని పరిశీలించి, దాని భద్రతపై ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ నివేదికను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరమని మండిపడ్డారు. ఊహించని వరద ప్రవాహం కారణంగా మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, మంజీరా బ్యారేజీపై కూడా వరద ఒత్తిడి పెరిగి పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని, అప్రాన్ కొట్టుకుపోయిందని, స్పిల్‌వే దెబ్బతిన్నదని ఎస్డీఎస్ఓ నివేదిక స్పష్టంగా హెచ్చరించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం దారుణమని విమర్శించారు. స్డీఎస్‌ఏ నివేదిక ఇచ్చినా మేడిగడ్డ మరమ్మతులు చేపట్టకపోవడం, ఇప్పుడు ఎస్డీఎస్ఓ హెచ్చరించినా మంజీరాను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వానికి, దుర్మార్గపు వైఖరికి నిదర్శనమని కేటీఆర్ నిప్పులు చెరిగారు. "మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్ల పగుళ్లపై నానా యాగీ చేసిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. ఇప్పుడు మంజీరా పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులపై కక్ష గట్టి, చిన్నపాటి మరమ్మతులు కూడా చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.
రానున్న రోజుల్లో ఎగువ నుంచి మంజీరాలోకి వరద ఉద్ధృతి పెరిగితే బ్యారేజీ మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు పక్కనపెట్టి మేడిగడ్డ, మంజీరా బ్యారేజీలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం రాజకీయ కక్ష సాధింపులతో కాలం గడుపుతూ తాగు, సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తే సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర క్షమించదని కేటీఆర్ హెచ్చరించారు. చివరగా ఆయన 'జై తెలంగాణ' అని తన ప్రకటనను ముగించారు.

# జాతీయ స్థాయిలో అన్నమలైకి బాధ్యతలు అప్పగిస్తాం: అమిత్ షా

అధ్యక్షుడిగా అన్నామలై ప్రశంసనీయమైన విజయాలు సాధించారని.. జాతీయ స్థాయిలో అన్నామలై నైపుణ్యాలను బిజెపి ఉపయోగించుకుంటుందని ఆయన చెప్పారు. కాగా, 2026లో తమిళనాడు రాష్ట్రంలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్(ఎన్డియే) కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ఇటీవల అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిజెపి, ఎఐఎడిఎంకెలతో కూడిన ఎన్డియే కూటమి ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఆర్ఎస్ఎస్ దండుపాళ్యం రాజ్యాంగ హరణం: రాహుల్ గాంధీ

సెక్యులర్, సోషలిస్టు పదాలను తీసివేయాలనే నినాదం బలోపేతం అవుతోందని వ్యాఖ్యానించారు.'వారికి మనుస్మృతి అత్యవసరం. బడుగు అణగారిన వర్గాలు వారి హక్కుల హరణనే ఈ దండు పాళ్యం ఆలోచనా విధానం అన్నారు. రాజ్యాంగం నుంచి అత్యంత శక్తివంతపు ఆయుధం వంటి కీలక పదాల అపహరణ వీరి ప్రధాన లక్ష్యం అని విమర్శించారు.
ఆర్ఎస్ఎస్ వారి నిజమైన అజెండా , వారి మను జెండా ఇప్పుడు తిరిగి రెపరెపలాడుతోందన్నారు. అయితే ఆర్ఎస్ఎస్ పగటికలలు నిజం కాబోవని స్పష్టం చేశారు. వారి కుయుక్తులను తిప్పికొడుతామన్నారు. ప్రతి దేశభక్తియుత పౌరుడు , నిజమైన భారతీయుడు తమ తుది శ్వాసల వరకూ రాజ్యాంగాన్ని, రాజ్యాంగ పీఠికలోని అంశాలను ప్రాణప్రదం చేసుకుంటారని ఈ ప్రతిపక్ష నేత తెలిపారు.

# పూరి జగన్నాథ రథయాత్ర ఉత్సవంలో అపశృతి.. 500 మందికి పైగా గాయాలు

ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. గాయపడిన వారికి వెంటనే ప్రాథమిక చికిత్స అందించారు. అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించా. ఆసుపత్రిని కూడా సందర్శిస్తాను" అని పేర్కొన్నారు.కాగా, 12వ శతాబ్దపు పుణ్యక్షేత్రం దగ్గర నుండి శ్రీ గుండిచా ఆలయం వైపు వెళ్లే రహదారిపై వేలాది మంది జగన్నాథుడు, అతని తోబుట్టువుల రథాలను తాళ్లతో లాగారు. శుక్రవారం రథయాత్ర ఉత్సవం ప్రధాన భాగం ప్రారంభమైంది. ఒడిశా గవర్నర్ హరిబాబు కంభంపాటి, ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, పలువురు ప్రముఖులు జగన్నాథుడు, దేవి సుభద్ర, బలభద్ర స్వామి రథాన్ని లాగిన వారిలో ఉన్నారు.

# చంద్రబాబు... తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం: బాబా రామ్ దేవ్

ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, దేశంలో ఆయనతో పోల్చదగిన ప్రజాహిత నాయకుడు మరొకరు లేరని ప్రముఖ యోగా గురు బాబా రామ్‌దేవ్ కొనియాడారు. విజయవాడలో జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన, చంద్రబాబు నాయకత్వ పటిమపై ప్రశంసల జల్లు కురిపించారు. తెలుగు ప్రజల కోసం దేవుడు పంపిన వరంగా చంద్రబాబును అభివర్ణించారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులకు వేదికగా నిలిచింది.

**చంద్రబాబు పనితీరు అద్భుతం**

ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ, "సృజనాత్మకత, ఉత్పాదకత, వృత్తి నైపుణ్యం, సామర్థ్యం వంటి గుణాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్. రాష్ట్ర ప్రగతి కోసం ఆయనకున్న దార్శనికత మరెవరికీ లేదు. అందరికంటే ఒక అడుగు ముందుండి ఆలోచించడం ద్వారా ఆయన తన జీవసంబంధమైన వయసును కూడా రివర్స్ చేశారు" అని అన్నారు. విదేశీ పర్యటనలకు వెళ్లే పర్యాటకులు పారిస్, స్విట్జర్లాండ్ వంటి ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.

**ఏపీలో పతంజలి భారీ ప్రాజెక్టులు**

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని బాబా రామ్‌దేవ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లాలోని హార్సిలీ హిల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఒక వెల్‌నెస్ సెంటర్‌ను పతంజలి సంస్థ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా, కోనసీమలోని దిండి వంటి ప్రాంతాల్లో 'వెడ్డింగ్ క్రూయిజ్ బోట్' తరహా ప్రాజెక్టును చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. భారతీయ సంప్రదాయ వివాహ వేడుకలను నిర్వహించేందుకు వీలుగా 'డెస్టినేషన్ వెడ్డింగ్' ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే, ఏపీ పర్యాటకానికి తాను ప్రచారకర్తగా వ్యవహరిస్తానని ఆయన ముందుకొచ్చారు. కార్యక్రమం అనంతరం, హరిద్వార్ నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలాన్ని చంద్రబాబుకు అందజేశారు.

**రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు**

ఈ కాన్‌క్లేవ్‌లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో కీలక ఒప్పందాలు జరిగాయి. మొత్తం 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 10,329 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థతో పలు కంపెనీలు సంతకాలు చేశాయి. అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు, బాబా రామ్‌దేవ్‌తో కలిసి పర్యాటక బ్రోచర్, కాఫీ టేబుల్ బుక్, పర్యాటక ఈవెంట్ల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు, హోటల్ గదుల తరహాలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అర్ధరాత్రి మేసేజ్.. బ్లూ టిక్ రాగానే డిలీట్

**- తోటి ఉద్యోగిని మేసేజ్‌లతో వేధిస్తున్న ఉపాధ్యాయుడు అరెస్ట్**

**- 15 రోజుల్లో 141 మంది పోకిరీలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్**



ప్రతిరోజు అర్ధరాత్రి కొత్త ఫోన్ నంబర్ నుంచి తన తోటి ఉపాధ్యాయురాలికి వాట్సాప్ మేసేజ్ చేస్తాడు.. బ్లూటిక్ రాగానే డిలీట్ చేస్తాడు. పగలు స్కూల్‌లో కలువగానే యథావిధిగా మాట్లాడుతున్నాడు. అతడి ప్రవర్తన, మాటల్లో తేడా గమనించిన ఉపాధ్యాయురాలు అతడి ఫోన్ చెక్ చేసింది. తన అనుమానాలు నిజం కావడంతో రాచకొండ షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు తోటి ఉపాధ్యాయుడే ఇదంతా చేస్తున్నాడని గుర్తించి అరెస్ట్ చేశారు. ఇలా ఒకటా రెండా వివిధ రకాల ఫిర్యాదులు అందుకున్న షీ టీమ్ పదిహేను రోజుల్లో 141 మందిని పట్టుకున్నట్లు రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయి అపరేషన్లు చేస్తున్నాయని, మహిళలను వేధించే వారి చేష్టలను సాక్ష్యాధారాలతో వీడియో తీసి నిందితులను పట్టుకొని న్యాయస్థానాలలో హాజరుపరుస్తున్నారని వివరించారు. వేధింపులు భరించాల్సిన అవసరం లేదని.. ధైర్యంగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఆర్జీయూకేటీలో స్పోర్ట్స్, ఎన్‌సీసీ కోటా ధ్రువపత్రాల పరిశీలన



సత్యమేవ జయతే - నిర్మల్ నిర్మల్ : రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ), బాసరలో మహబూబ్‌నగర్ కేంద్రానికి చెందిన స్పోర్ట్స్, ఎన్‌సీసీ కోటాలో విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన శుక్రవారం నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఏ గోవర్ధన్, ఓఎస్‌డీ ప్రొఫెసర్ ఈ మురళీధర్షన్ స్వయంగా ఈ ప్రక్రియను పర్యవేక్షించారు.
స్పోర్ట్స్ , ఎన్‌సిసి విభాగాల అధికారుల సమక్షంలో విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ ప్రతిభ ఉన్న విద్యార్థులకు అవకాశం కల్పించడమే విశ్వవిద్యాలయ లక్ష్యమని పేర్కొన్నారు. పూర్తిగా పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## గుజరాత్ ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడించిన కానిస్టేబుల్



సత్యమేవ జయతే - గుజరాత్ గుజరాత్ : గోపాల్ భాయ్ ఇటాలియా గుజరాత్ లోని సాధారణ మధ్య తరగతి రైతు కుటుంబంలో జన్మించారు. కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తూ ఉన్నతాధికారుల అవినీతిని ప్రశ్నించి ఉద్యోగానికి రాజీనామా చేశారు. తర్వాత రెవెన్యూ శాఖలో చేరారు అక్కడ అదే పరిస్థితి. అవినీతి కి వ్యతిరేకంగా అప్పటి గుజరాత్ హోంమంత్రి పై చెప్పులు విసిరీ సంచలనం సృష్టించారు. తదనంతరం ఆమ్‌ఆద్మీ పార్టీ లో చేరి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం న్యాయవాదిగా కొనసాగుతూ అందరికీ చట్టం పట్ల అవగాహన కల్పిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఓటమి చవిచూశారు. అయితే తాజాగా ఆప్ నుండి గెలిచిన ఎమ్మెల్యే నీ బీజేపీ లో చేర్చుకోగా ఇక్కడ ఎన్నిక అనివార్యమైంది.
బీజేపీ ఈ సీటు ఎలాగైనా గెలవాలని గుజరాత్ ముఖ్యమంత్రి దగ్గర నుండి సర్పంచ్ దాకా ప్రభుత్వం మొత్తం ఏకం అయినా ప్రజలు మాత్రం గోపాల్ ఇటాలియాను 17 వేల పైచీలుకు ఓట్ల మెజారిటీతో ఆశీర్వదించారు.
ప్రజలకు సేవ చేయాలనే దృఢ నిశ్చయంతో నాటి పోలీస్ కానిస్టేబుల్ నుండి నేడు ఎమ్మెల్యేగా ఎదిగిన గోపాల్ భాయ్ సంకల్పాన్ని అభినందించాల్సిందే..

## రైతన్నలకు మరింత సేవలో మన గ్రోమోర్



సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : రైతన్నలకు మరింత సేవలు అందించేందుకు మన గ్రోమోర్ (కోరామండల్) స్టోర్లలో అందుబాటులో ఉంచినట్లు ఆ సంస్థ తెలంగాణ జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం మన గ్రోమోర్ బ్రాంచ్‌ని వర్చువల్ ద్వారా ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయానికి కావలసిన అన్ని రకాల సేవలను మన గ్రోమోర్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. సరసమైన ధరలకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు కోరమండల్ గ్రోమోర్ దుకాణలలో లభిస్తాయన్నారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతి దానికి బీమా సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది గ్రోమోర్ కేంద్రాలను నూతనంగా ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. రైతులు తమ పంటలకు మందులను పిచికారి చేసేందుకు కూడా ఎకరాకు రూ 400 చొప్పున చార్జితో డ్రోన్ పరికరాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అదేవిధంగా 30 కిలోమీటర్ల పరిధిలోపు గ్రోమోర్ లలో కొన్న వస్తువులను ఉచితంగా సరఫరా చేసే వీలును కల్పించడం జరిగిందన్నారు. రైతులు భూసార పరీక్షలు చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రముఖ పురోహితులు సురేంద్ర శర్మ వలివేటి, విశ్వనాథ మహాచార్యులు ప్రత్యేక పూజలు చేసి నూతన కేంద్రాన్ని స్థానిక రైతు తాతా వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భవన యజమాని హనుమకొండ రమేష్, ఏరియా రీజనల్ మేనేజర్ సంతోష్ కుమార్, స్టోర్ మేనేజర్ మహేష్, ఆర్ఎసి జనార్ధన్, రైతులు, స్థానిక వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్.. చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



సత్యమేవ జయతే - నర్సాపూర్ నర్సాపూర్ : నిరుపేదల వైద్యం ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలంలోని మానేపల్లికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి రూ.37,500, ఏదులపల్లికి చెందిన చిదంబర్ రూ.60,000, వెల్దుర్తికి చెందిన మమత రూ.40,500, పెద్దాపూర్‌కు చెందిన మల్లేశ్ రూ.48,000, నెల్లూర్‌కు చెందిన అనిల్ రూ.5,000లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు రాగా శుక్రవారం తన కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ పథకం భరోసా కల్పిస్తూ వారిని ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణగౌడ్, ప్రవీణ్, సుధాకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మరి ఇంత చిల్లర పాలనా..? రేవంత్ సర్కార్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం

సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో దళితుల పట్ల చూపిస్తున్న వివక్షపై ఆర్ఎస్పీ మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా, వేణు దంపతులకు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్‌ను ఆపేసిన ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు.
అంటే మీ ఏఐ లాంగ్వేజ్ మోడల్‌లో వాట్సాప్‌లో బీఆర్ఎస్ స్టాటస్ పెట్టుకుంటే, ఎస్సీలైతే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనవసరం లేదని షరతులు విధించి ప్రోగ్రాం తయారు చేసింద్రన్న మాట! మరీ ఇంత చిల్లర పాలనా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు.
- అసలేం జరిగిందంటే..?
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీతోపాటు కేసీఆర్ ఫొటో వాట్సాప్ స్టేటస్ పెట్టినందుకు బుధవారం మంత్రి వివేక్ నిర్వహించే కార్యక్రమంలో తనకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్‌ను ఆపేసినట్టు మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా %-% వేణు దంపతులు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం ఉదయం పోలంపల్లిలోని తమ గుడిసె ముందు మాట్లాడారు. ఎస్సీ మాదిగ అయినందునే వివక్ష చూపి ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ ఇవ్వలేదని ఆరోపించారు.
ఈ విషయమై ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి పంచాయతీ కార్యదర్శి సృజనను కలిస్తే.. మంత్రి పీఏ ప్రొసీడింగ్ ఆపేయమని చెప్పారని, బీఆర్ఎస్ స్టేటస్‌లు ఎందుకు పెడుతున్నారని పంచాయతీ కార్యదర్శి పేర్కొనడంతో వారు కంగుతిన్నారు. వాట్సాప్ స్టేటస్ పెట్టడం వల్లే మంత్రి పీఏకు ఫిర్యాదు వెళ్లిందని, అందుకే ప్రొసీడింగ్ ఇవ్వడం లేదని ఆమె తెలిపినట్టు వారు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం అర్హులందరికీ ఇందిరమ్మ ఇవ్వాలని చెప్తున్నారని, ప్రజాపాలన అంటే ఇదేనా? అని వారు ప్రశ్నించారు. ప్రొసీడింగ్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.




## కూనారం ఆర్‌వోబీ వద్ద విరిగిన క్లస్టర్.. రాఘవపూర్‌లో నిలిచిన భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్





సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి కూనారం ఆర్‌వోబీ వద్ద క్లస్టర్ విరిగిపోయింది. దీంతో ఖాజీపేట-బలర్షా రైల్వే మార్గం ఇరువైపులా రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రైల్వే అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మరమ్మత్తులు చేపట్టారు.
ఈ నేపథ్యంలో సిర్పూర్ కాగజ్‌నగర్-సికింద్రాబాద్ మధ్య నడిచే భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ రైల్వే స్టేషన్ వద్ద నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయం చూసుకుంటున్నారు. బస్సుల కోసం వందలాది మంది రాజీవ్ రహదారిపైకి చేరుకున్నారు. ఆటోలు, బస్సుల్లో తమ గమ్య స్థానాలకు చేరుకుంటున్నారు. కాగా, ఉదయం 3.35 గంటలకు సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి బయలుదేరిన ఈ రైలు 10.50 గంటలకు సికింద్రాబాద్ చేరుకోవాల్సి ఉంది.
- నిలిచిన రైళ్లు..
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కారణంగా వాళ్ళ రైళ్లుకు అంతరాయం ఏర్పడింది. పెద్దపల్లిలో కునారం వెళ్లే రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కారణంగా రైళ్లను నిలిపివేసి పనులు సాగిస్తున్నారు. ఈ కారణంగా కొలనూర్, పోత్కాపల్లి, బిజిగిరి షరీఫ్, జమ్మికుంట, ఉప్పల్, రాఘవాపూర్, రామగుండం ఇంకా పలు స్టేషన్ లో ఎక్స్‌ప్రెస్ రైలుతోపాటు ప్యాసింజర్ రైలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో ఈ ప్రాంత ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను ఆశ్రయించి గమ్యస్థానాలకు వెళ్లారు. ఉదయం 6:30 నిమిషాల నుంచి ట్రైన్లు నిలిచిపోవడంతో ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రయాణికులు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు తినడానికి ఏమీ దొరకక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 10:30 వరకు కూడా రైలు నడవలేదు. ఈ కారణంగా ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారు. రైల్వే అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా రైళ్లను ఎక్కడికక్కడ నిలిపివేయడాన్ని ప్రయాణికులు నిరసించారు.



## పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయ ముట్టడి.. జీపీ కార్మికుల ముందస్తు అరెస్ట్




సత్యమేవ జయతే - కరీంనగర్
కరీంనగర్ : తమ డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి గ్రామపంచాయతీ కార్మికులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వెళ్లకుండా జీపీ కార్మికులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారు. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. గత 3 నెలలుగా వేతనాలు అందటం లేదని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, జీతాలు పెంచాలంటూ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.
దీంతో హైదరాబాద్‌లో పంచాయతీరాజ్ కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడించకుండా ముందస్తుగా పలు గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్మికులను ఆయా గ్రామాలలో వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని ధర్మారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమ డిమాండ్లు సాధించుకునే ప్రయత్నం చేయగా పోలీసులు అక్రమంగా ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడాన్ని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఆకుల రాజయ్య, సంఘం నాయకులు కూనమల్ల అశోక్,ఏదుల్ల రవికుమార్, ఉత్తెం రాజు తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కర్స్ పట్ల తీవ్ర నిర్లక్ష్యం చూపుతూ అన్యాయం చేస్తుందని విమర్శించారు. తాము ఉదయం నుంచి సాయంత్రం వరకు నిత్యం గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్యంతోపాటు మిషన్ భగీరథ నీటి సరఫరా, మొక్కల సంరక్షణ కోసం పనిచేస్తున్నామని వారు పేర్కొన్నారు.
నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, స్థానిక సంస్థలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని, గ్రామపంచాయతీ సిబ్బందిని రెండో పీఆర్సీ పరిధిలో చేర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు 8 గంటల పని దినాన్ని అమలు పరచాలని, పీఎస్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని, తమ కనీస వేతనాన్ని నెలకు రూ.26 వేలకు పెంచాలని, గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలను గ్రీన్ ఫీల్డ్ ద్వారానే చెల్లించాలని, జీవో నెంబర్ 51ని సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు పరచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించి పదోన్నతి కల్పించాలని, జీపీ సిబ్బంది పదవి విరమణకు రూ.5 లక్షలు చెల్లించాలని, ప్రమాదవశాత్తు సిబ్బంది మరణిస్తే రూ.10 లక్షల బీమా చెల్లించాలని, అనారోగ్యంతో మరణించిన సిబ్బంది కుటుంబంలో ఒకరికి తిరిగి గ్రామపంచాయతీలో ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.

సత్యమేవ జయతే



# సమీకృత మార్కెట్ నిర్మాణానికి గ్రహణం.. 3కోట్ల నిధులున్న ముందుకు సాగని పనులు



సత్యమేవ జయతే – కరీంనగర్

కరీంనగర్ : సకల సౌకర్యాలతో ప్రజలకు ఒకేచోట కూరగాయలు, పండ్లు, మాంసం, పువ్వులు, విక్రయించేందుకు గత బీఆర్ఎస్ సర్కార్ ప్రతి మున్సిపాలిటీలో సమీకృత మార్కెట్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం టీయూఎఫ్‌డీసీ నిధుల నుంచి రూ. 3కోట్ల నిధులు సైతం మంజూరయ్యాయి. అయితే సమీకృత మార్కెట్ నిర్మాణానికి మొదట వ్యవసాయ మార్కెట్ వద్ద స్థలాన్ని ఎంపిక చేయడం అక్కడ రైతులు విభేదించడంతో మార్కెట్ నిర్మాణం ఆగింది. దీంతో అనువైన స్థలం దొరకకపోవడంతో సమీకృత మార్కెట్ నిర్మాణానికి మోక్షం కలగడం లేదు.

బీఆర్ఎస్ సర్కార్ హయాంలో ప్రతి మున్సిపాలిటీలో సకల సౌకర్యాలతో ప్రజలకు కావలసిన అన్ని వస్తువులు ఓకే చోట దొరికేందుకు సమీకృత మార్కెట్లను నిర్మించేందుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. మార్కెట్ నిర్మాణం కోసం మూడు కోట్ల నిధులను సైతం అప్పటి ప్రభుత్వం వెచ్చించింది. కాగా మార్కెట్ నిర్మాణం కోసం రాయికల్ పట్టణ శివారులోని మార్కెట్ యార్డులో 20 గుంటల స్థలాన్ని అప్పటి జిల్లా కలెక్టర్ రవినాయక్ స్థలాన్ని ఎంపిక చేశారు. టెండర్ ప్రక్రియ కూడా చేపట్టారు. అయితే ఇంతవరకు బాగున్న అసలు సమస్య ఇక్కడే మొదలయింది. మార్కెట్ యార్డ్ వద్ద సమీకృత మార్కెట్ నిర్మిస్తే పట్టణానికి దూరంగా ఉండడం ఒక సమస్య అయితే, మార్కెట్ యార్డులో సమీకృత మార్కెట్ నిర్మిస్తే రైతులకు స్థలం సరిపోదని రైతులు అడ్డు చెప్పారు. దీంతో టెండర్ దక్కించుకున్న అధికారులు కాంట్రాక్టర్ దిక్కు తోచని స్థితిలో పడ్డారు. మార్కెట్ నిర్మాణానికి టెండర్ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఈ గందరగోళ పరిస్థితిని చూసి పనులు చేసేందుకు ముందుకు రాకపోవడంతో రైకల్ సమీకృత మార్కెట్ నిర్మాణం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైంది.

– స్థలమే అసలు సమస్య..

రాయికల్ మున్సిపల్ పరిధిలో సమీకృత మార్కెట్ నిర్మాణం కోసం అనువైన స్థలం దొరకడం లేదు. ఒకవేళ సమీకృత మార్కెట్‌ను గ్రామ శివారులో ఎక్కడైనా నిర్మిస్తే పట్టణ ప్రజలు దూర భావం వల్ల అక్కడికి వెళ్లారనే అభిప్రాయాలు సైతం ప్రజల నుంచి వస్తున్నాయి.

మరోపక్క మంజూరైన రూ. 3కోట్ల నిధులు తిరిగి ప్రభుత్వ ఖాతాలోకి వెళ్తే సమీకృత మార్కెట్ నిర్మాణం కలగానే మిగిలిపోయే అవకాశం ఉంది. మున్సిపల్ పరిధిలో 20 గుంటల స్థలం సైతం లేకపోవడంతో సమీకృత మార్కెట్ ఏర్పాటు కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. దీనికి తోడు మున్సిపాలిటీలో ప్రతి శనివారం జరిగే వారసంత క్రయవిక్రయాలు రోడ్డుపైనే నిర్వహించడంతో, స్థానిక పాత బస్టాండ్ నుంచి ఇటిక్యాల క్రాసింగ్ రోడ్ వరకు ప్రతి శనివారం ట్రాఫిక్ జామ్‌తో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూరగాయలు, మాంసం విక్రయాల కోసం రూ. 42లక్షల వ్యయంతో మార్కెట్ భవనం నిర్మించినా, కూరగాయల వ్యాపారులు, మాంసం విక్ర యదారులు ఈ భవనాన్ని వినియోగించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పట్టణ పరిధిలో ప్రజలకు అందుబాటులో సమీకృత మార్కెట్‌ను త్వరగా నిర్మించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

– ప్రజలకు అందుబాటులో సమీకృత మార్కెట్‌ను నిర్మించాలి

ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా సమీకృత మార్కెట్‌ను నిర్మించాలని పట్టణానికి చెందిన పాలేపు నాగరాజు అన్నారు. సమీకృత మార్కెట్ నిర్మాణానికి మూడు కోట్లు నిధులు మంజూరైన నిర్మాణం జరగడం లేదు. రాయికల్ మేజర్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపల్ గా మారిన పట్టణ ప్రజలకు సరైన అన్ని రకాల వస్తువులు దొరికే మార్కెట్ లేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి సమికృత మార్కెట్ ను నిర్మాణం జరిగేలా చూడాలన్నారు.

– స్థలం దొరక్క ఇబ్బందులు

సమీకృత మార్కెట్ నిర్మాణానికి స్థలం దొరక కపోవడంతోనే నిర్మాణంలో జాప్యం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. రాయికల్ పట్టణంలో టీయూఎఫ్డీసీ నిధులు రూ. 3కోట్లతో మంజూరైనా సమీకృత మార్కెట్ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉం డేలా స్థలం కోసం అన్వేషణ చేస్తున్నాం. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే సమీకృత మార్కెట్ నిర్మాణం జరిగేలా తగు చర్యలు చేపడతామని వెల్లడించారు.

%ళి4:13ౖవీ, 6/27/2025ఠ% ం91 91213 73951: ఎండ్

# సమస్యలతో వైద్య విద్య

**సమస్యలతో వైద్య విద్య**

**- భద్రాద్రి కొత్తగూడెం మెడికోలకు సౌకర్యాలు కరువు**

**- జిల్లా వైద్య కళాశాలలో నియామకాలపై దృష్టిపెట్టని సర్కారు**

**- 2021 నుంచి ఒక్క భవనంలోనే మెడికల్ కాలేజీ నిర్వహణ**

**- కొత్త భవనాలు పూర్తిచేసేదెన్నడు? అందుబాటులోకి తెచ్చేదెన్నడు?**

**- ఇప్పటికే కొనసాగుతున్న మూడు బ్యాచ్‌ల వైద్య విద్యార్థులు**

**- త్వరలో రానున్న నాలుగో బ్యాచ్ విద్యార్థులకు మరిన్ని సమస్యలు**

**- సౌకర్యాలపై నేడో రేపో తనిఖీలకు రానున్న డీఎంఈ అధికారులు**



సత్యమేవ జయతే – భద్రాద్రి కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం : తెలంగాణలోని ప్రతి జిల్లాకూ మెడికల్ విద్య అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో గత కేసీఆర్ ప్రభుత్వం భద్రాద్రి జిల్లాకు కూడా వైద్య కళాశాలను మంజూరు చేసింది. నాటి అవసరాలకు తగినట్లుగా ఏర్పాట్లు చేస్తూ, సౌకర్యాలు కల్పిస్తూ వచ్చింది. అయితే, ఏటికేడు నూతన విద్యాసంవత్సరంలో కొత్త విద్యార్థులు వస్తుండడంతో వారికి అనుగుణంగా సౌలత్‌లు కల్పించాల్సి ఉంటుంది. కానీ.. ఆ విషయంలో ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. దీంతో వైద్య విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వైద్య విద్యను అభ్యసించాల్సి వస్తున్నది. కనీసం సదుపాయాల దగ్గర నుంచి మొదలుకొని వైద్య విద్యాభ్యాసం వరకూ అన్నింటా సమస్యలకు వారు ఎదురీదాల్సి వస్తున్నది.

పోరాడి సాధించుకున్న తెలంగాణలోని మారుమూల ప్రాంతాలకూ వైద్య విద్యను, నాణ్యమైన వైద్యాన్ని చేరువ చేయాలని సంకల్పించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్.. 2021లో భద్రాద్రి జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాలను మంజూరు చేశారు. అదే ఏడాది జూన్‌లో ప్రిన్సిపాల్‌ను నియమించారు. 2022 నుంచి వైద్య విద్యార్థుల తొలి బ్యాచ్ వచ్చింది. వీరికోసం అప్పటికే పాల్వంచ సమీపంలో ఓ కాలేజీ భవనాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ఏటా 150 మంది విద్యార్థులు ఈ కాలేజీలో సీట్లు పొందుతూ వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. ఇక ప్రభుత్వ వైద్యశాలను కూడా అప్‌గ్రేడ్ చేయడంతో జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్యం కూడా అందుతున్నది. అయితే, ఏటా వస్తున్న విద్యార్థులకు సౌకర్యాల కల్పనలో ఏడాదిన్నరగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది.

ఈ కారణంగా ఇప్పటికే రెండు బ్యాచ్‌ల విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారు. త్వరలో రాబోయే బ్యాచ్ విద్యార్థులకు కూడా సమస్యలు తప్పేలా లేవు. కాలేజీ భవనాలు, హాస్టల్ భవనాల నిర్మాణంపై రేవంత్ ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో అవి 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే..' అన్న చందంగా ఉన్నాయి. ఇప్పటికీ ప్రభుత్వ హాస్టల్‌ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురాలేదు. దీంతో నేటికీ చాలీచాలనీ గదుల్లోనే ప్రైవేటు హాస్టళ్లలో విద్యార్థులు బస చేయాల్సి వస్తున్నది. ఇక 2023 ప్రారంభంలో కొత్తగూడేనికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నర్సింగ్ కాలేజీని కూడా మంజూరు చేసింది. అయితే, ఐదున్నరేళ్ల వైద్య విద్య కోర్సుకు సంబంధించిన సదుపాయాలను కల్పిస్తూ అప్పటికే నిర్మించిన వైద్య కళాశాల భవనం పక్కనే రూ. 200 కోట్లతో బహుళ భవనాలను అప్పటి ప్రభుత్వం చేపట్టింది.

అవి పూర్తయితే.. మొదటగా నిర్మించిన, వైద్య కళాశాల కొనసాగుతున్న భవనాన్ని నర్సింగ్ కాలేజీకి అప్పగించి.. కొత్తగా నిర్మించే బహుళ భవనాల్లోకి వైద్య కళాశాలను మార్చాలని అప్పటి ప్రభుత్వం సంకల్పించింది. కానీ.. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరగా బహుళ భవనాల నిర్మాణాలను పూర్తిచేసేందుకు శ్రద్ధ చూపడం లేదు. దీంతో, మొదటగా నిర్మించిన వైద్య కళాశాల భవనం అందులోనే కొనసాగుతున్నది. ఇందులోకి రావాల్సిన నర్సింగ్ కాలేజీ.. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్నది.

అయితే, వైద్య కళాశాల కోసం చేపట్టిన బహుళ భవనాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి అన్ని సౌకర్యాలూ కల్పిస్తేనే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. కానీ.. ఆ దిశగా రేవంత్ సర్కారు దృష్టి సారించకపోవడంతో ఇటు వైద్య విద్యార్థులకు, అటు నర్సింగ్ విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. కొత్తగూడెం, పాల్వంచల్లోని ప్రైవేటు హాస్టళ్ల నుంచి ఆటోల్లో వస్తున్న కొందరు వైద్య విద్యార్థులు ఇటీవల ఆటో ప్రమాదంలో గాయపడ్డారు.

– నియామకాలపై దృష్టి పెట్టని కాంగ్రెస్ సర్కారు..

పూర్తిస్థాయి ఫ్యాకల్టీతో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులకు వైద్యవిద్యనందించింది బీఆర్ఎస్ సర్కారు. అయితే, ఏటా వస్తున్న అడ్మిషన్లకు అనుగుణంగా అదనంగా నియమించాల్సిన ఫ్యాకల్టీపై.. ఆ తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదు. దీంతో ఏటా వైద్య విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ.. అందుకు అనుగుణంగా ఫ్యాకల్టీ పెరగడం లేదు. దీంతో వైద్య విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం లేదు.

– ఫ్యాకల్టీ సరిపోక..

కొత్తగూడెం వైద్య కళాశాలకు ఇంకా పదిమంది ప్రొఫెసర్లు, ఐదుగురు అసోసియేట్ ప్రొఫెసర్లు, 32 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 18 మంది సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు కావాల్సి ఉంది. 22 మంది కాంట్రాక్ట్ సిబ్బంది పనిచేస్తున్నారు. రెగ్యులర్ ఉద్యోగులు లేక విద్యార్థులకు సరైన సదుపాయాలు అందడం లేదు. ఇప్పటివరకు మూడు బ్యాచ్‌ల్లో కలిపి 449 మంది వైద్య విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసిస్తున్నారు. త్వరలోనే మరో 150 మంది విద్యార్థులతో ఇంకో బ్యాచ్ రాబోతోంది. వీరు కూడా వస్తే ఫ్యాకల్టీ ఇంకా అవసరమవుతుంది. సౌకర్యాలు లేక వారు కూడా ఇబ్బంది పడాల్సి ఉంటుంది. అయితే, కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల తనిఖీలకు త్వరలోనే వైద్య విద్యా విభాగం(డీఎంఈ) అధికారులు రానున్నారు. వసతుల కల్పన సమస్యలపై వారు ఎలా స్పందించారో చూడాలి.

# రోడ్డుపై గుంతలు.. వాహన చోదకుల ముప్పుతిప్పలు





రోడ్డుపై గుంతలు.. వాహన చోదకుల ముప్పుతిప్పలు

సత్యమేవ జయతే – వరంగల్

వరంగల్ : రోజూ వేలాది వాహనాలు రోజు వేలాది వాహనాలు ప్రయాణించే మార్గమిది.. పేరుకు జాతీయ రహదారి.. అయినా మట్టి రోడ్డు కంటే అధ్వానంగా గుంతలు. నిత్యం ప్రమాదాల జరుగుతున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తికూడా చూడటంలేదు. నర్సింహులపేట మండల పరిధిలోని వరంగల్–ఖమ్మం మీదుగా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే జాతీయరహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళలో వాహనాలు గుంతలో పడి ప్రయాణికులు తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంటున్నాయి.

దీంతో జాతీయ దహదారి పక్కనే ఉన్న గోపా తండాకు చెందిన ఓ మహిళ గుంత వద్ద ముళ్లకంపను ఏర్పాటు చేసింది. ఇప్పటికే ఓ ప్రయాణికుడు గుంతలో పడి గాయాలు కావడంతో ఆ మహిళ మరో ప్రమాదం జరగకుండా చెప్పారు. నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనాలు పాడవుతున్నాయని వేలు ఖర్చుచేసి బాగు చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చివేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## మధిరలో వంద పడకల ఆస్పత్రిని ప్రారంభించాలి.. ఐద్వా డిమాండ్



సత్యమేవ జయతే – మధిర మధిర : వంద పడకల ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలని ఐద్వా మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గౌరరాజు ధనలక్ష్మి, చేగొండి వెంకయమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం మధిరలోని ప్రభుత్వ హాస్పిటల్‌ను ఐద్వా మహిళా సంఘం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ొ% ప్రస్తుతం ఉన్న హాస్పిటల్ నందు పేషెంట్లకు సరిపడా పడకలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాత బిల్డింగ్ వర్షం కురవడం వల్ల నీళ్లు కారుతున్నాయాన్నారు. పేషంట్లకు సరిపడా వసతులు వైద్యం అందుబాటులో ఉండటం లేదని అన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన నూతన బిల్డింగ్ నిరుపయోగంగా మారిందన్నారు. మధిర ప్రాంతంలో ప్రస్తుతం కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన ఏకైక పెద్ద హాస్పిటల్ ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. ఈ ఆసుపత్రి ప్రజలకు అందుబాటులో లేకపోవడం వలన మధిర నియోజకవర్గ ప్రజలకు తీవ్ర నష్టదాయకమని అన్నారు. అనంతరం హాస్పిటల్ ప్రారంభించాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు పాల్గొన్నారు. శనివారం 28 జూన్ 2025

## భూసమస్యలు పరిష్కారమయ్యేనా?

**- ఆగష్టు 14 నాటికి పూర్తయ్యేనా?**

**- సాదా బైనామాకు దరఖాస్తుల వెల్లువ**

**- భూ భారతిపై సన్నగిల్లుతున్న ఆశలు**

**- స్థానిక పోరుతో బ్రేక్ పడే అవకాశం**

**- ఇప్పటికే అటకెక్కిన రాజీవ్ యువ వికాసం**



సత్యమేవ జయతే – జయశంకర్ భూపాలపల్లిజయశంకర్ భూపాలపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి స్థానంలో చేపట్టిన భూ భారతి రెవెన్యూ చట్టం 2025 ద్వారా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకున్న వారి భూ సమస్యలు పరిష్కారమయ్యేనా.. అని సందేహాలు తలెత్తుతున్నాయి. ఆగస్టు14లోగా దరఖాస్తులను పూర్తి చేయాల్సి ఉండగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లావ్యాప్తంగా 212 రెవెన్యూ గ్రామాల్లో 53202 అర్జీలకు ఇప్పటి వరకు 10 వేల వరకు మాత్రమే ఆన్‌లైన్ పూర్తయ్యింది. దరఖాస్తుల్లో అధిక శాతం సాదాబైనామా వినతి పత్రాలే ఉండడంతో సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలిస్తున్నారు. స్థానిక ఎన్నికల సైరన్ మోగనున్న తరుణంలో వీటిపై సందిగ్ధత నెలకొంది. ఇప్పటికే ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అటకెక్కించగా, భూభారతిపై ఆశలు సన్నగిల్లుతున్నాయి.

ఈ నెల 2 నుంచి 19 వరకు అధికారులు గ్రామగ్రామాన రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆన్‌లైన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ నెలాఖరులోగా ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులు హడావిడి చేస్తున్నప్పటికీ ఆన్‌లైన్ చేయడానికి చాలా సమయం పడుతుందని ఆపరేటర్లు తెలుపుతున్నారు. సాదాబైనామాతో భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు పట్టా చేసుకోకపోవడంతో యజమానులు మరొకరికి పట్టా చేశారు. ఈ సమస్య అధికారులకు తలనొప్పిగా మారనుంది.

– 45 రోజుల్లో పరిష్కారమయ్యేనా ?

రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఆగస్టు 14 నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఆచరణలో సాధ్యమయ్యే అవకాశాలు కనిపించడం లేదు. కేవలం 45 రోజుల్లో 53202 దరఖాస్తులకు పరిష్కారం చూపడం కష్టమేనని రెవెన్యూ సిబ్బందే తెలుపుతున్నారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకోవడానికే ఈ సమయం సరిపోదని చెబుతున్నారు. భూపాలపల్లిలో 10,553 దరఖాస్తులు వచ్చాయి.

అలాగే రేగొండ మండలం నుంచి 4551, మొగుళ్లపల్లిలో 2565, గోరికొత్తపల్లిలో 3373, టేకుమట్లలో 1534, కాటారంలో 5610, మల్హార్‌లో 5372, గణపురంలో 5042, మహాముత్తారంలో 4687, మహదేవపూర్‌లో 2917, చిట్యాలలో 5570, పలిమెల మండలం నుంచి 1428 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల ఆన్‌లైన్ అనంతరం క్షేత్రస్థాయిలో రికార్డులు పరిశీలించి నోటీసులు ఇస్తామని, రికార్డులు సరిగా లేని దరఖాస్తులను తిరస్కరిస్తామని అధికారులు తెలుపున్నారు. విచారణ పేరుతో సగానికి పైగా దరఖాస్తులను తిరస్కరించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ లోగా స్థానిక ఎన్నికల నగారా మోగితే కోడ్ పేరుతో మళ్లీ పక్కన పెట్టి రైతులను మభ్యపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

## వాహనదారులు తప్పక హెల్మెట్ వాడాలి : మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ



సత్యమేవ జయతే – మహేశ్వరం మహేశ్వరం : హెల్మెట్ వాడడం వలన కలిగే ప్రయోజనాలపై మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి సాగర్ రహదరిపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని అన్నారు. వాహనదారులు అందరూ తప్పక హెల్మెట్ ధరించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. అనంతరం సాగర్ రహదారిపై హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వాహనదారులను ఆపి వారికి ఫైన్ విధించకుండా హెల్మెట్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐ గురు నాయుడు, ఎస్ఐ సాయినాథ్ గౌడ్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల డిమాండ్లు వంద శాతం న్యాయమైనవి.. వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు




సత్యమేవ జయతే – కొల్లాపూర్

కొల్లాపూర్ : నాలుగు స్తంభాలలో ఒక స్తంభమైన జర్నలిస్టులకు అవమానాలు, అసమానతలు ఎదురవుతున్నాయని జర్నలిస్టులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదు.. వారి డిమాండ్లు 100% న్యాయమైనవి.. మంత్రిగా ఉన్న జూపల్లి భేషజాలకు పోకుండా వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు డిమాండ్ చేశారు. కొల్లాపూర్ పట్టణం ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. దీక్షలను టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ ప్రారంభించారు.

ఈ సందర్భంగా దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ.. జర్నలిస్టులు పాలకుల చేతిలో మోసపోతున్నారన్నారు. నాయకులు గెలవకముందు ఇచ్చిన మాటలు గుర్తు చేసుకొని.. గెలిచిన తర్వాత వాటిని అమలు చేయాలన్నారు. అన్ని ప్రాంతాలలో జర్నలిస్టులకు ఇండ్లు ఉన్నాయి కానీ కొల్లాపూర్‌లో ఎందుకులేవో మంత్రి గుర్తించాలన్నారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధనకు బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటామన్నారు.

– డిమాండ్లు పట్టించుకోకపోవడం వల్లే రోడ్లపైకి..

నాగర్ కర్నూల్ జిల్లా సీపీఎం కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోనే ఇండ్ల స్థలాలు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని జర్నలిస్టులు పోరాడుతున్నా.. న్యాయమైన డిమాండ్లు పట్టించుకోకపోవడం వల్లే రోడ్లపైకి వచ్చారన్నారు. పార్టీలకు ప్రజల పక్షాన ప్రజల సమస్యల పట్ల వార్తలు రాస్తూ ప్రజాలోకానికి అందిస్తూ చైతన్యం చేస్తున్నారన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ పట్టణంలో 72 సర్వే భూమిలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు.

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీను మాట్లాడుతూ.. గన్ను కన్నా పెన్ను మిన్న అనే విషయాన్ని పాలకులు అర్థం చేసుకోవాలన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు తమ మద్దతు ఉంటుందన్నారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు దేశ్యా నాయక్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల పోరాటం న్యాయమైనదన్నారు.

సమాజం కోసం పనిచేసే విలేకరులకు ఎటువంటి ఆధారం లేదని పని చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు విలేకరులకు హామీలు ఇస్తూ.. జర్నలిస్టులను నిర్లక్ష్యం చేస్తున్నారని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ.. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులు చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందన్నారు.

– కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం..

బుడగ జంగం హక్కుల సాధన సమితి జాతీయ అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ.. విలేకరులు మూడో నేత్రం లాంటివారని ప్రోటోకాల్ ప్రకారం కుటుంబాలను వదిలి పనిచేస్తున్నారని చీకటిలో వెలుగులు నింపేవారు విలేకరులన్నారు. రాజకీయ నాయకుల ఆదాయం ఎలా పెరుగుతుందో చూస్తున్నాం. జర్నలిస్టుల కుటుంబాలు గడపడం అతికష్టంగా మారిందని గత ప్రభుత్వం విలేకరులకు మొండి చేయి చూపిందని జూపల్లి తలుచుకుంటే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వచ్చునన్నారు. కొల్లాపూర్ విలేకరులకు 200 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 సంవత్సరాలు మంత్రి హోదాలో ఉన్న మంత్రి జూపల్లి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. విలేకరుల సమస్యలు పరిష్కరించకుంటే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

గొందిమల్ల వెల్టూరు వంతెన సాధన కమిటీ నాయకులు కాశన్న, మల్లయ్యలు మాట్లాడుతూ.. సమాజంలోని సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారం చేసే విలేకరుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడం దుర్మార్గం అన్నారు. వెంటనే కొల్లాపూర్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంతకుముందు బీజేపీ మండల అధ్యక్షుడు సాయి కృష్ణ గౌడ్ కిసాన్ మోర్చా నాయకుడు శేఖర్ గౌడ్ బీజేపీ మండల అధ్యక్షుడు కేతూరి నారాయణ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు కాడం శ్రీనివాసులు మాట్లాడారు.

ఈ దీక్షలలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచంద్రం నియోజవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి జిల్లా నాయకులు మల్లికార్జున సాగర్, సీనియర్ జర్నలిస్టులు బచ్చలకూర కురుమయ్య, సిపి నాయుడు, రమణ కారంగి, గోవిందు, సురేందర్, మల్లేష్, స్వాములు, పారుశరాముడు, వెంకట రాములు, రాము, శివ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు కిసాన్ మోర్చా తమటం శేఖర్ గౌడ్, బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు సాయి కృష్ణ గౌడ్, మండల అధ్యక్షుడు నారాయణ పట్టణ అధ్యక్షుడు కాడం శ్రీనివాసులు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు భరోసాలో సర్కారు మాయ..!

**రైతు భరోసాలో సర్కారు మాయ..!**

**- వానకాలం పెట్టుబడి సాయంలో జిమ్మిక్కులు**

**- అన్నదాత ఖాతాల్లో తక్కువగా డబ్బుల జమ**

**- కొందరు కర్షకులకు అసలే వేయని వైనం**

**- వ్యవసాయ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు**

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతున్న రైతులు**

**సత్యమేవ జయతే - యాదాద్రి భువనగిరి**



యాదాద్రి భువనగిరి : ఆరుగాలం కష్టించి పంట పండించే రైతుల కడుపు కొట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభు త్వం పూనుకున్నది. వాన కాలం రైతు భరోసా అమలులో జిమ్మిక్కులు చేస్తున్నది. పెట్టుబడి సాయంలో భారీగా కోతలు విధిస్తున్నది. అనేక మంది రైతుల ఖాతాల్లో అసలు కంటే తక్కువ గా డబ్బులు జమ చేస్తున్నది. ఇంకొంత మం దికి అసలే వేయడం లేదు. దీంతో చేసేదేం లేక రైతులు వ్యవసాయ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఏ సీజన్‌లోనూ సక్రమంగా అమలు చేయలేదు. అధికారంలోకి వచ్చిన కొత్తలో 2024లో పెట్టుబడి సాయం పెంచకుండానే ఖాతాల్లో డబ్బులు చేసింది.

ఆ తర్వాత వానకాలం సీజన్ మొత్తానికి ఎగనా మం పెట్టింది. యాసంగిలో పూర్తిస్థాయిలో వేయకుండా చేతులు దులుపుకొంది. ఇంకా 52వేల మందికి రైతు భరోసా రావల్సి ఉంది. ఇప్పుడు వానకాలంలో కూడా సరిగ్గా డబ్బు లు వేయడం లేదు. డబ్బుల చెల్లింపుల్లో కోత లు పెట్టింది. ఖాతాల్లో డబ్బులను తక్కువగా జమ చేసింది. ఉదాహరణకు.. 2ఎకరాల భూ మి ఉంటే.. కేవలం 20గుంటలకు మాత్రమే డబ్బులు వేసింది. దీంతో రైతులు వ్యవసాయ కార్యాలయాలకు క్యూ కడుతున్నారు. తమకు ఎందుకు రాలేదని ఆరా తీస్తున్నారు. వివరాలు ప్రభుత్వానికి పంపించామని, తమకేం తెలియదని కొందరు అధికారులు చెబుతుండగా, మరికొందరు మాత్రం సాగు చేయకపోతే రాదని స్పష్టం చేస్తున్నారు. సాగు చేస్తున్న అనేక మంది రైతులకు సైతం డబ్బులు జమ కాకపోవడం విశేషం.

– కొందరికి అసలే రాలే..

ఓ వైపు కోతలు పెడుతుండగా, మరోవైపు కొం దరికి అసలే రైతు భరోసా డబ్బులు జమ కాలే దు. ఈ సీజన్‌లో 2.84 లక్షల మంది రైతులకు రూ. 317 కోట్లు జమ చేయాలని వ్యవసాయ అధికారులు ప్రతిపాదించారు. ఇప్పటి వరకు 2.33లక్షల మందికి రూ.306 కోట్ల డబ్బులు రైతుల ఖాతాల్లో వేశారు. భువనగిరి మండలంలోని మన్నెవారిపంపులో బోయిని మల్లేశ్ అనే రైతుకు 1.22 గంటల భూమి ఉండగా, అర ఎకరంలో సన్న వడ్లు వేశారు.

కానీ ఒక్క పైసా కూడా ఖాతాలో జమ కాలేదు. అదే గ్రామానికి చెందిన బోయిన లతకు ఎకరం 20గుంట లు ఉండగా పెట్టుబడి సాయం పత్తాలేదు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రైతు భరోసా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నదని రైతులు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్‌కు రైతులపై ఉన్న చిత్తశుద్ధి ఇదే అని మండిపడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ పెట్టుబడి సాయం అందింది. యాదా ద్రి జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సీజన్లు కలుపుకొని 2,508 కోట్లను 2,33,461 మం ది రైతు ఖాతాల్లో సాయం జమ చేసింది.

– సాగు భూములకే రైతు భరోసా..

జిల్లాలో కొందరికి రైతు భరోసా డబ్బులు తక్కువగా జమ అయినట్లు మా దృష్టికి వచ్చింది. సాగులో ఉన్న వాటికి మాత్రమే పెట్టుబడి సాయం అందుతుంది. దాని ప్రకారమే సర్కారు డబ్బులు జమ చేస్తుంది. అయితే సాగులో ఉన్న భూములకు కూడా సాయం అందకపోతే పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తాం.

%–% గోపాల్, డీఏవో, యాదాద్రి భువనగిరి

ఈ ఫొటోలోని రైతు పేరు చిలుకూరి నర్సిరెడ్డి. భువనగిరి మండలంలోని మన్నెవారి పంపు గ్రామం. ఎకరం 38గుంటల భూమి ఉంది. గతంలో మొత్తం భూమికి డబ్బులు ఖాతాలో జమ అయ్యేవి. కానీ వానకాలం సీజన్‌కు సంబంధించి కేవలం రూ.300 మాత్రమే జమఅ య్యాయి. అంటే కేవలం రెండు గుంటలకు మాత్రమే డబ్బులు పడినట్లు తెలుస్తున్నది. ఇదే విషయమై స్థానికి వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించగా తమకేం తెలియదని సమాధానమిచ్చారని ఆయన వాపోయారు.

ఈ చిత్రంలో కనిపిస్తున్న అన్నదాత పేరు బీసు భాస్కర్. నివాసం మోత్కూరు. పాస్ బుక్ ప్రకారం మూడు ఎకరాల 21 గుంటల భూ మి ఉంది. దీని ప్రకారం 21,150 పెట్టుబడి సాయం జమ చేయాలి. కానీ ఆయన ఖాతాలో 18,750 మాత్రమే వేశారు. 16గుంటలకు అంటే రూ. 2400 తక్కువగా రైతు భరోసా డబ్బులు పడలేదు. ఇలా జిల్లాలో అనేక మందికి డబ్బులు జమ చేయకుండా ప్రభుత్వ మాయ చేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## వికారాబాద్ టౌన్ లో బి ఆర్ ఎస్ కార్యకర్తలసమావేశం..




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ సార్ ఆదేశాల మేరకు....

వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు కే గోపాల్ ముదిరాజ్ గారి అధ్యక్షతన, వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు ధన్నారం గ్రామానికి సంబందించిన బి ఆర్ యస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం వికారాబాద్ జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, వార్డు కమిటీల ఎంపిక, అనుబంధ కమిటీల ఎంపిక, రాబోయే మున్సిపల్ ఎన్నికలలో విజయం విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

ఈ సమావేశంలో వికారాబాద్ మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు అనంత రెడ్డి గారు, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి గారు, మంచన్పల్లి సురేష్, మల్లికార్జున్, మూర్తుజ్,దన్నారం మాజీ కౌన్సిలర్ రాములు, ఖాజా,వెంకటయ్య, పాండు, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## కేసుల సత్వర పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి: గద్వాల ఎమ్మెల్యే



సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : జిల్లాలో కేసుల సత్వర పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్కోర్టు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రానికి చెందిన తేజేశ్వర్ హత్య బాధాకరమన్నారు. గంగనపల్లిలో ఇదే తరహాలో మహిళ హత్య చేయబడిందన్నారు. ఇలాంటి కేసుల సత్వర పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్కోర్టులే పరిష్కారం అన్నారు ఇటువంటి నేరాలకు పాల్పడిన నిందితులను ఆరు నెలల్లోపు శిక్షించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయడం వల్ల నిందితులకు శిక్ష పడినపుడు బాధితులకు న్యాయం జరిగినట్లు అవుతుందన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర ప్రభుత్వం పరువు తీసే విధంగా ఉన్నాయన్నారు. జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయడమే మంచిదన్నారు. దీని ద్వారా తప్పు చేసిన వారికి త్వరగా శిక్షలు పడే అవకాశం ఉందన్నారు.

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. కేసును త్వరితగతిన చేదించిన పోలీసులను ఎమ్మెల్యే అభినందించారు. అంతకుముందు ఎమ్మెల్యే తేజేశ్వర్ తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ సమావేశంలో నాయకులు బండారు భాస్కర్. గడ్డం కృష్ణారెడ్డి, మురళి, బాబర్, సుదర్శన్ రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి




సత్యమేవ జయతే – అచ్చంపేట అచ్చంపేట : ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లేష్ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో అచ్చంపేట ఎంఈఓ ఆఫీసులో ఉన్న స్ట్రాంగ్ టీచర్ రఘుకు మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ సమ్మె నోటీసు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లేష్ మాట్లాడుతూ.. జులై 9 వ తేదీనాడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి మధ్యాహ్న భోజనం వర్కర్స్ కూడా పాల్గొంటున్నారని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చి కార్మికులపై పని భారం మోపిందని అన్నారు.

గతంలో రోజుకు ఒక కార్మికుడు ఎనిమిది గంటలు పని చేస్తే ప్రస్తుతం మోడీ ప్రభుత్వం 12 గంటలు పని చేయాలని లేబర్ కోడులు తెలియజేస్తున్నాయని అన్నారు. ధరలను అదుపు చేయలేక ధరలు పెంచడం వలన కార్మికులపై భారాలు పడుతున్నాయని అన్నారు మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న వర్కర్స్‌కు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు.

సంవత్సరంలో రెండు జతల కాటన్ బట్టలు ఇవ్వాలని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ తాలూకా కార్యదర్శి పెర్ముల గోపాల్ మధ్యాహ్న భోజన కార్మికులు కలమ్మ, రాములమ్మ, అచ్చమ్మ, పార్వతమ్మ, లలిత, అలివేల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది.. ఆటో కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే హరీష్ రావు



సత్యమేవ జయతే – పటాన్ చెరు పటాన్ చెరు : ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో పటాన్‌చెరువు ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు కలిసి సమస్యలు వివరించారు.రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికుల జీవితం దయనీయంగా మారింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి మమ్మల్ని మోసం చేశారు..అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను బీఆర్ఎస్ ముందుండి పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇవి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనన్నారు హరీష్‌రావు. ఎన్నికల ముందు ఏడాదికి రూ.12,000 భృతి ఇస్తామన్న హామీ ఇచ్చి మోసం చేశారు. కానీ ఇప్పుడు ఆటో కార్మికుల గురించి ఒక్క మాటా మాట్లాడడం లేదు. ఆటోలు నడవక, బ్యాంకుల కిస్తీలు చెల్లించలేక ఆర్థికంగా కుదేలవుతున్నారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదు.

ఆటో కార్మికుల కుటుంబాల పోషణ భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మాట తప్పడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది. అసెంబ్లీ వేదికగా కూడా ఆటో కార్మికుల పక్షాన ప్రశ్నించింది బీఆర్ఎస్. కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. ఆటో కార్మికులకు కేసీఆర్ అండగా ఉంటారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేసి, ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలి. రెండేళు ్లగా ఒక్కో కార్మికుడికి బాకీ పడ్డ రూ.24 వేలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్‌లో ఏసీబీ టీం ఆకస్మిక తనిఖీలు







సత్యమేవ జయతే - అచ్చంపేట అచ్చంపేట : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్‌లో ఉన్న బీసీ హాస్టల్ (బాలుర)లో శుక్రవారం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. మహబూబ్‌నగర్ ఏసీబీ డీఎస్పీ సీహెచ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో కలిసి తనిఖీలు చేపట్టడంతో ఒక్కసారిగా అవాక్కయ్యారు.వసతి గృహాలలో 18 రకాల రికార్డులను సంబంధిత వార్డెన్లు మెయింటెనెన్స్ చేయాల్సి ఉంటుంది. అందుకు సంబంధించిన ప్రతి రికార్డులను క్షుణంగా పరిశీలన చేపట్టారు. ప్రధానంగా 2024-25, 2025-26 సంబందించిన అన్ని విషయాలను కూలకుంకుశంగా అధికారులు తనిఖీలు చేస్తూ పరిశీలన చేస్తున్నారు.గత మూడేళ్లలో పేద విద్యార్థులకూ నాణ్యమైన భోజనం, వసతులు కల్పించారా.. లేదా..? హాస్టల్ లో విద్యార్థుల సంఖ్య అనుగుణంగా మెనూ అమలు చేశారా..? లేదా పరిసరాల పరిశుభ్రత పాటించారారికార్డుల పక్రియ న్యాయ బద్ధముగా ఉందా.. లేదా..? అనే విషయాలు దాదాపు ఆరు శాఖలకు చేందిన అధికారులు అన్ని కొణాల్లో పరిశీలన చేస్తున్నారు. పూర్తి స్థాయిలో తనిఖీలు, విచారణ పూర్తయినా అనంతరం వివరాలు తెలియపరుస్తామని తెలిపారు.

# స్కూటీని ఢీకొట్టిన టిప్పర్ లారీ.. తల్లి కండ్ల ముందే చిన్నారిపై నుంచి వెళ్లిన లారీ





సత్యమేవ జయతే - దుండిగల్ దుండిగల్ : రెప్పపాటు సమయంలో జరిగిన ప్రమాదంలో కన్నతల్లి కండ్ల ముందరే ఓ చిన్నారి దుర్మరణం చెందిన హృదయ విదారక సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన రాజు రెడ్డి, నిహారిక దంపతులకు కొడుకు అభిమన్ను రెడ్డి (6), కూతురు ఉన్నారు.

రాజు కుటుంబం గత కొంత కాలం క్రితం ఉపాధి కోసం వలస వచ్చి నగర శివారు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి, దుండిగల్ మున్సిపాలిటీలోని మల్లంపేట్ ఆకాష్ లేఔట్‌లో స్థిరపడింది. రాజు రెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తుండగా, నిహారిక గృహిణి. అభిమన్నురెడ్డి బౌరం పేటలో గీతాంజలి స్కూల్లో ఒకటో తరగతి చదువుతున్నాడు. రోజు మాదిరిగానే అభిమన్నురెడ్డిని ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో స్కూల్‌కు తీసుకువెళ్లేందుకు తన స్కూటీపై కొడుకును కూర్చోబెట్టుకున్న నిహారిక ఇంటి నుంచి పాఠశాలకు బయలుదేరింది.

కొద్దిసేపటి అనంతరం స్కూటీ పల్లవి స్కూల్ వద్దకు రాగానే వెనుక నుంచి కంకర లోడుతో దూసుకు వచ్చిన టిప్పర్ లారీ (టీఎస్ 15 యు ఎఫ్ 4599) స్కూటీని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అభిమన్ను రెడ్డి రోడ్డుపై కుడివైపు పడిపోగా.. అతనిపై నుంచి టిప్పర్ లారీ టైర్లు దూసుకెళ్లాయి. దీంతో తల నుజ్జు నుజ్జై రెప్పపాటు సమయంలో అభిమన్ను రెడ్డి దుర్మరణం చెందాడు. కన్నుమూసి తెరిచేలోగా తన కొడుకు కానరాని లోకాలకు వెళ్లడంతో తల్లి రోదనలు మిన్నంటాయి. ఈ హృదయ విదారక దృశ్యం చూసే వాళ్లని సైతం కంటనీరు పెట్టించింది.

సమాచారం అందుకున్న పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, బాలుడు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది. కాగా పోలీసులు టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో నిహారిక సైతం గాయాలు కావడంతో చికిత్స కోసం ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

- రోడ్డుపై బైఠాయించి స్థానికులు ఆందోళన%%

%చిన్నారి అభిమన్ను రెడ్డి రోడ్డు ప్రమాదం విషయం తెలియగానే స్థానికులు కొద్దిసేపు అక్కడ ఆందోళన నిర్వహించారు. రోడ్డు ఇరుకుగా ఉండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డును వెడల్పు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పల్లవి స్కూల్ వద్ద ప్రమాదం జరగడం ఇది రెండవసారి అని స్థానికులు పేర్కొన్నారు. అటుగా వచ్చే స్కూలు బస్సులు సైతం రోడ్డుపైనే నిలుపుతారని.. దీంతో రోడ్డు మరింత ఇరుకుగా మారి ఈ ప్రమాదం జరిగిందన్నారు. స్కూల్ బస్సులను రోడ్లపై నిలుపకుండా చూడాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఆందోళనకారులకు నచ్చ చెప్పడంతో సమస్య సద్దుమణిగింది.

# ప్రజలకు 60 లక్షలతో తాగు నీటి. సౌకార్యం.





త్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లాలోని కద్చర్ల గుంట పై అనంతగిరి స్వదేశీ దర్శన్ ప్రాజెక్టు ద్వారా తాగునిటీ సరఫరా పథకం కోసం తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. 60 లక్షలతో చేపట్టనున్న ప్రాజెక్టు ద్వారా ప్రజలకు తాగునీటిని అందించనున్నట్లు స్పీకర్ తెలిపారు. వికారాబాద్ మండలం సంబందించిన ముఖ్యమంత్రి సహాయం చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి చాపల శ్రీనివాస్ ముదిరాజ్ రమేష్ కుమార్. వికారాబాద్ మండలఅధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఎర్రవల్లి జాఫర్ శివయ్య
జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎద్దులాపూర్ జాఫర్ ఖాన్ పేట పెద్ద రాత్ పల్లి వెన్నంపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కాల్వ శ్రీరాంపూర్ లో పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. జాఫర్‌ఖాన్‌పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, పెద్దరాతిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దావఖాన భవనంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అర్హులైన ప్రతీ లబ్ధిదారుడికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు.. కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం రావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి మాజీ ఎమ్మెల్యే గిట్ల ముకుంద రెడ్డి అని అన్నారు.

వ్యవసాయ పరిశోధన కేంద్ర అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తామన్నారు. కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో అగ్రికల్చర్ బీఎస్సీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మూడు నెలల సన్న బియ్యం ఒకేసారి అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. పెద్దపల్లి లో బస్సు డిపో పూర్తయితే ప్రతీ గ్రామానికి బస్సు వస్తుందన్నారు. చివరి ఆయకట్టు ప్రాంతాలకు సాగునీరు అందించమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, ఎంపీడీవో పూర్ణచందర్రావు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే గీత కార్మికులకు ఉపాధి.. అబ్కారి శాఖ జిల్లా సూపరింటెండెంట్ మల్లారెడ్డి



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే గీత కార్మికులకు ఉపాధి అవకాశం కలిగిందని ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ మల్లారెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి, రాంపూర్ సమీపంలో 2014లో నాటిన ఈత వనాన్నిజిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి శుక్రవారం సందర్శించారు. కల్లు గీసే చెట్లను పరిశీలించారు. మొత్తం ఎన్ని చెట్లు ఉన్నాయని, స్థానిక గీత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఐదు ఎకరాల భూమిలో ఇంత చెట్లను నాటామని, ఈరోజు వాటి నుండి కల్లు సేకరిస్తున్నామని వారు తెలిపారు.

చెట్టు నుండి వచ్చిన స్వచ్ఛమైన కల్లును విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కల్తీ కల్లు ను అరికట్టాలనే లక్ష్యంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఈత వనాలను పెంచడం జరిగిందన్నారు. జిల్లాలో 8లక్షల చెట్లు ఉన్నాయని ఇందులో 75 శాతం చెట్ల నుండి స్వచ్ఛమైన కల్లు వస్తుందని, ప్రస్తుతం స్వచ్ఛమైన కల్లు వస్తుందని కాబట్టి స్వచ్ఛమైన కల్లు తాగి గీత కార్మికుల వృత్తి ని పరీరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బోధన్ ఎక్సైజ్ సీఐ భాస్కరరావు, ఎస్సై జమీన్, టీసీఎస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, విట్టల్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, అరుణ్ గౌడ్, అంజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి.. సఫాయి మిత్ర కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహణ



సత్యమేవ జయతే - కొత్తగూడెం కొత్తగూడెం : ఆరోగ్యంపై పారిశుధ్య కార్మికులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ కోడూరు సుజాత అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 100రోజుల కార్యాచరణలో భాగంగా పారిశుధ్య కార్మికులు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) రిసోర్స్ పర్సన్ లకు, మహిళా సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులను సక్రమంగా నిర్వర్తించగలమని, పట్టణ అభివృద్ధిలో పారిశుధ్య కార్మికులది కీలకపాత్ర అని తెలిపారు. బీపీ, రక్త పరీక్షలు, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్ ఇతరత్రా పరీక్షలు నిర్వహించిన తర్వాత పరీక్షలలో ఏమైనా తేడా వుంటే, పెద్దాసుపత్రి రిఫర్ చేసి మెరుగైన వైద్యం చేయిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతీ ఒక్కరూ పరీక్షలు చేసుకోని వైద్యుల సూచన మేరకు టాబ్లెట్లు, మందులను వాడాలని సూచించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో వైద్యులు రాకేష్, దుర్గ, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అహ్మద్, అశోక్ చౌహాన్, వీరభద్ర చారి, మెప్మా డీఎంసీ రాజేష్, సీవోలు వెంకటేశ్వర్లు, శాంత కుమార్, మౌలానా, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ రైతుల సద్వినియోగం చేసుకోవాలి మండల వ్యవసాయ అధికారి జయశంకర్.

సత్యమేవ జయతే మోమిన్ పేట్:/ పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ రైతులు సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మోమిన్ పెట్ మండల వ్యవసాయ అధికారి జయశంకర్ అన్నారు. ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పచ్చిరొట్ట విత్తనాలు (జనుములు) పొందుటకు చివరి తేదీకి ఇంకా రెండు రోజులు మాత్రమే గడువు ఉందని ఆయన తెలిపారు.మోమిన్‌పేట మండల కేంద్రంలోని %ఐజమీా% రైతు సేవా కేంద్రం సేల్ పాయింట్ వద్ద 40 కేజీల బ్యాగ్ పచ్చిరొట్ట విత్తనాలు 50% రాయితీ ధరతో రూ. 2,510/- చెల్లించి పొందవచ్చు అని అన్నారు.రైతులకు విజ్ఞప్తి: జనుములు వేసే ఉద్దేశం ఉన్న రైతులు చివరి తేదీలోపు తగిన పత్రాలతో హాజరై విత్తనాలను సకాలంలో పొందగలరని ఆయన కోరారు.

ఈ సందర్భంలో రైతులు తప్పనిసరిగా వారి పట్టదారు పాసుబుక్, మరియు ఆధార్ కార్డు జిరాక్స్, లను తీసుకురావాల్సిందిగా కోరనైనది.

అని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠాలు చెప్పడం నేరమా?లి అభినందించవలసింది పోయి సస్పెన్షనా?. బయోసైన్స్



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠాలు చెప్పడం నేరమా?లి అభినందించవలసింది పోయి సస్పెన్షనా?. బయోసైన్స్ టీచర్ కాసింబి సస్పెన్షన్ వెంటనేరద్దు చేయాలని జిల్లా కలెక్టర్ , డిఇ ఓ లను డిమాండ్ చేసిన టి ఎస్ యుటి ఫ్ : ,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టీచర్స్ కు రక్షణ కల్పించుట ప్రభుత్వానిదే:... సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ డిమాండ్‌లి జిల్లా యాలాల్ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాలకు చెందిన బయోసైన్స్ టీచర్ సస్పెన్షన్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మరియు జిల్లా విద్యాధికారి రేణుక దేవి లు వెంటనే రద్దు చేయాలని ,కాసింబి తెలంగాణ రాష్ట్ర విద్య పరిశోధన మరియు శిక్షణ (యస్ .సి. ఇ.ఆర్. టి) రూపొందించిన పదవ పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధించడం నేరమా? అని టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం శుక్రవారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారుల లను ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్దేశించిన పదవ తరగతి పాఠ్యాంశాలలోని సమన్వయం నియంత్రణ అనే పాఠ్యాంశాన్ని కి సంబంధించిన పాఠము బోధన సందర్భంలో సదరు ఉపాధ్యాయురాలు యస్ సి ఇ ఆర్ టి నిర్దేశించిన చనిపోయిన గొర్రె శరీర భాగాలలోని మెదడును పాఠ్యాంశ బోధన ఉపకరణాలుగా వాడడం తప్పు కాదని విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుటకు ఉపయోగపడే సాధనంగానే చూడాలి. జిల్లాలో వేసవిలో జరిగిన ఐదు రోజుల వృత్యంత శిక్షణ కార్యక్రమాల్లో సైతం గొర్రె శరీర భాగాలలోని ఊపిరితిత్తులు, మెదడు ,కాలేయము మూత్రపిండాలను ప్రత్యక్షంగా చూపించడం జరిగిందని దానినీ ఆదర్శంగా తీసుకొని బయోసైన్స్ టీచర్ ప్రత్యక్షంగా విద్యార్థులకు బోధించాలనే తపనతో విద్యార్థులకు చూయించడం జరిగిందని, సాంప్రదాయాలకు విరుద్ధమని కొందరు గొర్రె మెదడు కాదు ఆవు మెదడు అని వక్రీకరించి బయోసైన్స్ టీచర్ చే రాయించడం సరికాదని, బలవంతంగా సదరు టీచర్ ను బెదిరించి రాయించిన వారిని కఠినంగా శిక్షించాలని, రాష్ట్ర ప్రభుత్వం ,పోలీస్ శాఖ వారు పాఠశాలలో పనిచేయుటకు ఉపాధ్యాయులకు ప్రశాంత వాతావరణము, రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని ప్రభుత్వ పాఠశాలలోనే శాస్త్రీయబద్ధమైన విద్య అందుతుందని ప్రజల్లో నమ్మకం ఉందని దాన్ని రక్షించవలసిన బాధ్యత అధికారులపై ఉందని, కొందరు కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బదులాము చేసే విధంగా అల్లరిమోకలను ప్రేరేపిస్తున్నారని అన్నారు. అల్లరి మూకలను అరికట్టి పాఠశాలల్లోకి నిషేధాన్ని అమలు పరచాలని , వెంటనే కాసింబి బయోసైన్స్ ఉపాధ్యాయుల సస్పెన్షన్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. సస్పెన్షన్ రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఎన్ బాబురావు ,టి పవన్ కుమార్ కృష్ణవేణి ,బసప్ప, ముత్యప్ప సీనియర్ నాయకులు వినోద్ కుమార్, నర్స్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం.. 20 ఏళ్ల తర్వాత ఏకమవుతున్న ఠాక్రే బ్రదర్స్



హిందీకి వ్యతిరేకంగా , మరాఠీ భాష పరిరక్షణకు ఏకం కావాలని ఉద్ధవ్ ఠాక్రే , రాజ్ ఠాక్రే నిర్ణయించారు. 20 ఏళ్ల తరువాత ఠాక్రే బ్రదర్స్ ఏకం కావడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా చెప్పుకోవచ్చు. జులై 5వ తేదీన మరాఠీ భాషకు మద్దతుగా జరిగే ఆందోళనలో ఇద్దరు నేతలు కలిసి పాల్గొంటున్నారు. రాజకీయ అవసరాల కోసమే ఠాక్రే బ్రదర్స్ ఈ నినాదాన్ని ఎత్తుకున్నారని బీజేపీ విమర్శించింది. %20 ఏళ్ల తరువాత ఠాక్రే బ్రదర్స్ ఏకమవుతున్నారు. మహారాష్ట్రలో హిందీకి వ్యతిరేకంగా ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే ఏకమయ్యారు. జులై 5వ తేదీన హిందీకి వ్యతిరేకంగా మహారాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చారు. శివసేన ఉద్ధవ్ వర్గం, %వీచీూ% పార్టీలు ఉమ్మడిగా ఈ ఆందోళనను చేపట్టబోతున్నాయి. రాజకీయ ప్రయోజనాల కంటే మహారాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఉద్ధవ్ ఠాక్రే , రాజ్ ఠాక్రే ప్రకటించారు. మహాయుతి కూటమిపై ఠాక్రే బ్రదర్స్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు హిందీని కంపల్సరీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మరాఠీ భాషను కాపాడుకోవడానికి ఎంతటి త్యాగానికైనా సిద్ధమని ఉద్ధవ్ ఠాక్రే ప్రకటించారు. జాతీయ విద్యా విధానం %చీజూూ%లో హిందీ తప్పనిసరి అని ఎక్కడ లేదన్నారు. ప్రతి రాష్ట్రానికి ఒక అధికారిక భాష ఉంటుందని , మహారాష్ట్రకు మరాఠీ అధికారిక భాష అన్నారు ఉద్ధవ్ ఠాక్రే.

తమకు మహారాష్ట్ర ప్రయోజనాలనే ముఖ్యమన్నారు ఉద్ధవ్ వర్గం ఎంపీ సంజయ్ రౌత్. అందుకే మరాఠీ భాష కోసం ఇద్దరు ఏకమవుతున్నారని చెప్పారు. వాస్తవానికి జులై 7వ తేదీన ఉద్ధవ్ ఠాక్రే ఆందోళనలకు పిలుపునిచ్చారని , కాని రాజ్ ఠాక్రే ఫోన్ చేసి ఐదో తేదీన ఆందోళనలు నిర్వహించాలని కోరారని చెప్పారు. మరాఠీ భాష కోసం రెండు పార్టీలు పోరాటం చేస్తున్నందున వేర్వేరుగా ఆందోళనలు చేయడం మంచిది కాదని చెప్పారన్నారు. రాజ్ ఠాక్రే విజ్ఞప్తికి ఉద్ధవ్ ఠాక్రే అంగీకరించారని సంజయ్ రౌత్ వెల్లడించారు. అయితే రాజకీయ అవసరాల కోసమే ఠాక్రే బ్రదర్స్ ఏకమవుతున్నారని మహాయుతి కూటమి నేతలు విమర్శించారు. ఉద్ధవ్ ఠాక్రే సీఎంగా ఉన్నప్పుడే మహారాష్ట్రలో త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారని అన్నారు సీఎం ఫడ్నవీస్.

# ఆరేళ్ల తరువాత తెరుచుకోబోతున్న కైలాష్ మానసరోవర్ యాత్ర.. చైనాతో రాజ్‌నాథ్ చర్చలు!

చైనాలోని కింగ్‌డావో నగరంలో జరిగిన %ూజూ% (షాంఘై సహకార సంస్థ) రక్షణ మంత్రుల సమావేశంలో భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక ప్రత్యేక నిర్ణయంపై రెండు దేశాలు అంగీకారానికి వచ్చాయి.

ఆరేళ్ల తరువాత తెరుచుకోబోతున్న కైలాష్ మానసరోవర్ యాత్ర.. చైనాతో రాజ్‌నాథ్ చర్చలు!

చైనాలోని కింగ్‌డావో నగరంలో జరిగిన %ూజూ% (షాంఘై సహకార సంస్థ) రక్షణ మంత్రుల సమావేశంలో భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక ప్రత్యేక నిర్ణయంపై రెండు దేశాలు అంగీకారానికి వచ్చాయి. దాదాపు ఆరు సంవత్సరాల తర్వాత కైలాష్ మానసరోవర్ యాత్ర తిరిగి ప్రారంభమవుతుందని రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ విషయంలో భారతదేశం- చైనా మధ్య సానుకూల సంభాషణ జరిగింది.

%ూజూ% సమానత్వం, సంప్రదింపులు, పరస్పర ప్రయోజనం, ప్రాంతీయ బహుపాక్షిక సహకారం షాంఘై స్ఫూర్తిని కొనసాగిస్తుందని చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్ అన్నారు. ఇది సభ్య దేశాలకు ఉమ్మడి ప్రయోజనాలపై సహకారాన్ని పెంచడానికి, పరస్పర విశ్వాసాన్ని బలోపేతం చేయడానికి అవకాశాన్ని ఇచ్చే వేదిక అన్నారు. పరస్పర సహకారాన్ని మరింతగా పెంచడంతో పాటు వ్యూహాత్మక పరస్పర విశ్వాసాన్ని కూడా పెంచుతుందని డాంగ్ జున్ అభిప్రాయపడ్డారు.

భారత్-పాకిస్తాన్ మధ్య విభేదాలను పరిష్కరించడానికి %ూజూ% సమావేశ ఒక వేదిక కాదని, ద్వైపాక్షిక చర్చల మార్గం మాత్రమే అని చైనా పేర్కొంది. భారతదేశం-పాకిస్తాన్ మధ్య చాలా కాలంగా ఉన్న విభేదాలు అందరికీ తెలిసినవేనని, ప్రాంతీయ శాంతి కోసం ద్వైపాక్షిక మార్గాల ద్వారా ఇటువంటి సమస్యలను పరిష్కరించుకోవాలని %ూజూ% సభ్యులు పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై తన వైఖరిపై భారతదేశం జారీ చేసిన ఉమ్మడి ప్రకటనపై సంతకం చేయలేదని కొన్ని భారతీయ మీడియాలో వార్తలు వచ్చాయని చైనా పేర్కొంది. ఇది బహుపాక్షిక వేదిక, ఏకాభిప్రాయం లేకుండా ఉమ్మడి ప్రకటన సాధ్యం కాదు, కాబట్టి దీనిని భారతదేశం-పాకిస్తాన్ ద్వైపాక్షిక సమస్యతో ముడిపెట్టడం సరైనది కాదని చైనా పేర్కొంది.



పహల్గామ్ దాడిపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని తీవ్రంగా విమర్శించారు. %ూజూ% జాయింట్ డ్రాఫ్ట్‌పై సంతకం చేయడానికి రక్షణ మంత్రి నిరాకరించారు. "మన ప్రాంతంలో అతిపెద్ద సవాళ్లు శాంతి, భద్రత, విశ్వాసం లేకపోవడంతో ముడిపడి ఉన్నాయని నేను నమ్ముతున్నాను. ఈ సమస్యలకు మూల కారణం తీవ్రవాదం, ఉగ్రవాదం పెరగడం. శాంతి, శ్రేయస్సు, ఉగ్రవాదం కలిసి ముందుకు సాగలేవు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి నిర్ణయాత్మక చర్య అవసరం. మన సమిష్టి భద్రత కోసం ఈ దుష్టశక్తులకు వ్యతిరేకంగా మన పోరాటంలో మనం ఐక్యంగా ఉండాలి" అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించిన అంశాలపై చైనాతో నిర్మాణాత్మక, దార్శనిక అభిప్రాయాలను మార్పిడి చేసుకున్నాము. దాదాపు ఆరు సంవత్సరాల విరామం తర్వాత కైలాష్ మానస సరోవర్ యాత్ర తిరిగి ప్రారంభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశాము" అని రాజ్‌నాథ్ సింగ్ రాశారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రష్యా, బెలారస్ దేశాలకు చెందిన రక్షణ మంత్రులతో కూడా సమావేశాలు నిర్వహించారు. ఈ ద్వైపాక్షిక సమావేశాలలో, ఈ ప్రాంతంలోని సవాళ్లు, భద్రతా ముప్పులతో పాటు రక్షణ సహకారం గురించి చర్చించారు. రాజ్‌నాథ్ సింగ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్‌లో, "క్వింగ్‌డావోలో బెలారస్ రక్షణ మంత్రి లెఫ్టినెంట్ జనరల్ విక్టర్ ఖ్రెనిన్‌తో మంచి సంభాషణ జరిగింది" అని రాశారు. అంతకుముందు, రాజ్‌నాథ్ సింగ్ రష్యా రక్షణ మంత్రి ఆండ్రీ బెలౌసోవ్‌ను కలిసి రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య దీర్ఘకాలిక, సమగ్ర సహకారం గురించి చర్చించారు. రక్షణ రంగంలో భారతదేశం రష్యాతో దీర్ఘకాలిక, సమగ్ర సహకారాన్ని కలిగి ఉన్న సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల రక్షణ మంత్రుల నేతృత్వంలోని %×=×+జ-వీడమీజ% యంత్రాంగం ద్వారా మార్గనిర్దేశం చేయడం జరుగుతుంది.

ఇక పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కూడా %ూజూ% సమావేశానికి హాజరయ్యారు. పహల్గామ్ దాడి తర్వాత భారత్-పాక్‌కు చెందిన ఇద్దరు నాయకులు ఒకే వేదికపై కలిసి కనిపించడం ఇదే మొదటిసారి. శిఖరాగ్ర సమావేశంలో, రక్షణ మంత్రి %ు=ఖీ% పాకిస్తాన్ సంబంధాన్ని కూడా ప్రస్తావించారు.

## తాండూర్ లో హ్యాండ్ బ్యాగులో గంజాయి..!..

## వికారాబాద్ జిల్లా లో కలకలం.. యువకుడి నుంచి 1.2కిలోలు స్వాదీనం

## కేసు నమోదు చేసిన తాండూరు పోలీసులు

## %-% వివరాలు వెల్లడించిన డీఎస్పీ బాలకృష్ణారెడ్డి




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.తాండూరు, హ్యాండ్ బ్యాగులో గంజాయి ఉంచుకున్న ఓ యువకుడిని తాండూరు పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం తాండూరు పట్టణ పోలీస్‌స్టేషన్ లో స్థానిక డీఎస్పీ బాలకృష్ణారెడ్డి పట్టణ సీఐ సంతోష్ కుమార్ తో కలిసి కేసు వివరాలను వెల్లడించారు.

## ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి...

## మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం అందజేత..



సత్యమేవ జయతే - గుమ్మడిదల గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 22 వార్డ్ లు 8 గ్రామ పంచాయితీల సముదాయముతో 25 వేల జనాభా కలిగిన గుమ్మడిదల మండలం ఏర్పాటై దాదాపు 14 సంవత్సరాలు గడుస్తున్న మున్సిపాలిటీ ఏర్పాటు అయినప్పటికీ ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే మున్సిపాలిటీ కేంద్రంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఆకుల ఆంజనేయులు గ్రామస్తులతో కలిసి శుక్రవారం కమిషనర్ దశరథ్ కు వినతి పత్రం అందజేశారు వీరస్వామి, కరుణాకర్, దాసారం సాయి, మురళి, మల్లేష్,అంజి గౌడ్, అశోక్, తదితరులున్నారు.

## కాంగ్రెస్ తోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్ల కల సహకారం...

## మున్సిపల్ కమిషనర్ దశరథ్..



సత్యమేవ జయతే-గుమ్మడిదల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల కళ సహకారం అవుతుందని మున్సిపల్ కమిషనర్ దశరథ అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ వార్డు పరిధిలో శుక్రవారం కమిషనర్ దశరథ్ చేతుల మీదుగా మధ్యల సుజాత, మిరియాల అరుణ, మిరియాల శకుంతల, మధ్యల జ్యోతి, ఇందిరమ్మ ఇల్ల నిర్మాణం పనులను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాల ప్రభుత్వంలో చేయలేని పనులు కాంగ్రెస్ సంవత్సరం నరకాలంలోనే సామాన్య ప్రజలకు సొంతింటి కళ కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. గ్రామంలోని నిరుపేదలందరికీ విడతలవరీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఇవ్వనున్నామన్నారు కార్యక్రమంలో కార్యదర్శులు ప్రభాకర్, సంగీత, నాయకులు తుడుం శ్రీనివాస్, పడమటి మహిపాల్ రెడ్డి, రాము, కిరణ్ కుమార్ రెడ్డి, మద్దెటి మల్లేష్, బాలరాజ్, బుడగ జంగం అధ్యక్షుడు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సవాల్‌లి

## ప్రజల మీద ప్రేమ ఉంటే 2 ఎకరాల ప్రభుత్వ భూమిని వెనక్కి ఇప్పించులి



సత్యమేవ జయతే - జడ్చర్ల, మహబూబ్ నగర్ జిల్లా

౨ ప్రభుత్వ భూమిని కొనుగోలు చేయడం తప్పని నీ మేనల్లుడితో ఒప్పించు

లి మీ నిర్వాకం కారణంగా ప్రభుత్వాసుపత్రికి రోడ్డు లేకుండా పోయింది

లి జడ్చర్ల ప్రజల కోసమే ప్రభుత్వ భూమి వెనక్కి ఇమ్మని అడుగుతున్నా

లి మీరు స్వచ్ఛందంగా ఇవ్వకపోయినా కోర్టులో గెలుస్తా.. ఆస్పత్రికి రోడ్డు వేయిస్తా

లి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సవాల్

జడ్చర్ల, జూన్ 27: మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి జడ్చర్ల ప్రజలపై ఏమాత్రం ప్రేమ ఉన్నా ప్రభుత్వాసుపత్రి ప్రధాన మార్గానికి అవరోధం కల్పిస్తూ ఆయన మేనల్లుడు కొనుగోలు చేసిన 2 ఎకరాల ప్రభుత్వ భూమిని వెనక్కి ఇప్పించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. లక్ష్మారెడ్డి కుటుంబీకులు తాము అక్రమంగా కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిని స్వచ్ఛంధంగా వెనక్కి ఇవ్వకపోయినా కోర్టులో కేసు గెలిచి ఆ భూమిలో నుంచి ఆస్పత్రికి మెయిన్ రోడ్ నుంచి రహదారిని నిర్మించితీరుతామని ధీమా వ్యక్తం చేసారు

సత్యమేవ జయతే


# అమ్మాయిలు ఆకాశమే హద్దుగా ఎదగాలన్నదే ఆమె ఆశయం!







**పేదరికం చదువును చంపేస్తుంది. కుటుంబ పరిస్థితులు బాల్య వివాహాన్ని ప్రోత్సహిస్తాయి. అజ్ఞానం, అమాయకత్వం లైంగిక వేధింపులను నిలదీయలేని పిరికితనాన్ని నింపుతాయి. వీటన్నిటి నుంచి విముక్తి లభిస్తేనే.. అమ్మాయిలు చదువుకుంటారు, ఉద్యోగాలు చేస్తారు, సాధికారత సాధిస్తారు.** **పేదరికం చదువును చంపేస్తుంది. కుటుంబ పరిస్థితులు బాల్య వివాహాన్ని ప్రోత్సహిస్తాయి. అజ్ఞానం, అమాయకత్వం లైంగిక వేధింపులను నిలదీయలేని పిరికితనాన్ని నింపుతాయి. వీటన్నిటి నుంచి విముక్తి లభిస్తేనే.. అమ్మాయిలు చదువుకుంటారు, ఉద్యోగాలు చేస్తారు, సాధికారత సాధిస్తారు.** **'వాయిస్ ఫర్ గర్ల్స్' లక్ష్యం అదేనంటున్నారు ఆ సంస్థ వ్యవస్థాపకురాలు అనూష భరద్వాజ్.**

అమ్మాయి పెద్ద మనిషి అయిపోగానే ఆంక్షలు మొదలవుతాయి. 'ఇలా ఉండాలి. అది చేయొద్దు. ఇది చేయొద్దు. బయటికి పోవద్దు. అబ్బాయిలతో మాట్లాడొద్దు' వగైరా వగైరా హద్దులు గీస్తారు. చిన్న వయసులో అయితే తక్కువ కట్నంతో పెండ్లి అవుతుందని తల్లిదండ్రులు అనుకుంటారు. వివాహానికి ఒప్పుకొని తీరాలని ఆడపిల్లలపై ఒత్తిడి చేస్తారు. దీనివల్ల వాళ్లు చదువులకు, మంచి భవితకు దూరం అవుతారు. చదువుకునే అమ్మాయిల ఆలోచనల్ని పెండ్లి నుంచి తప్పించి ఉన్నత విద్య, మంచి భవిష్యత్ వైపు నడిపించడమే 'వాయిస్ ఫర్ గర్ల్స్' ఆశయం.

### గ్రామీణులే లక్ష్యం..

ఆడపిల్లలకు చదువు ప్రాధాన్యం చెప్పి.. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, గృహ హింస పట్ల అవగాహన కల్పించడం ద్వారా లైంగిక సమానత్వం సాధించవచ్చు. అందుకే, వాయిస్ ఫర్ గర్ల్స్ బాలికలు చదివే విద్యా సంస్థలకు వెళ్లి అమ్మాయిల ఆలోచనల మార్పునకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. గ్రామీణ బాలికలకు బయటి అవకాశాల గురించి తెలియదు. కాబట్టి గ్రామీణ ఇంటర్, డిగ్రీ విద్యార్థులపై ఎక్కువగా దృష్టి పెడుతుంది. ఇప్పటికే, 75 గవర్నమెంట్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలతో ప్రత్యేక ఒప్పందం చేసుకున్నాం. దాదాపు 200 విద్యా సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. ఆ ఆవరణలలో ఏడాదికి మూడు క్యాంపులు నిర్వహిస్తాం. మొదటి క్యాంప్‌లో టీనేజ్‌లో వచ్చే శారీరక మార్పుల గురించి తెలియజేస్తాం. ఆడపిల్లల ఆరోగ్య సమస్యలు, పీరియడ్స్ సమయంలో పాటించాల్సిన శుభ్రత గురించి అవగాహన కల్పిస్తాం. వాళ్ల సందేహాలు నివృత్తి చేస్తాం. రెండో క్యాంప్‌లో చదువు, కెరీర్ గురించి అవగాహన కల్పిస్తాం. అమ్మాయిలు కాలేజ్ చదువుకు దూరం కావడానికి ప్రధాన కారణం పెండ్లి. ఈ ప్రమాదాన్ని తప్పించుకుంటే విశ్వవిద్యాలయాల మెట్లెక్కుతారు. ఉన్నతమైన ఉద్యోగాలు సాధిస్తారు. నిజానికి, అమ్మాయిలంతా మంచి కెరీర్‌నే కోరుకుంటారు. కానీ, దాన్నెలా సాధించాలో తెలియదు. అందుకే చదువుకుంటే జరిగే మేలు ఏమిటన్నది ముందుగా తెలియాలి. 'పెండ్లి కంటే చదువే ముఖ్యం' అనే భావన వాళ్లలో పెంపొందించాలి. మూడో క్యాంప్‌లో మేం చేస్తున్నది అదే.

### 'నో' చెప్పాల్సిందే

శారీరక, మానసిక, లైంగిక హింస గురించి చాలామందికి సరైన అవగాహన లేదు. లైంగిక వేధింపులకు గురవుతున్నా అర్థం చేసుకోలేరు. అర్థమైనా 'నాదే తప్పేమో' అని భయపడతారు. ఆ హింసను గుర్తించి, విశ్వసనీయ వ్యక్తులతో ఎలా పంచుకోవాలో బోధిస్తాం. చట్టప్రకారంగా ఎలా రక్షణ పొందాలో వివరిస్తాం. 'నో' చెప్పడం నేర్పిస్తాం. ఫలానా డియోడరెంట్ వాడితే చాలు.. అమ్మాయిలంతా వెంటపడతారని భ్రమ పడిపోయే అబ్బాయిలు తిరస్కరణను ఫెయిల్యూర్‌గా భావిస్తారు. అమ్మాయి ఎందుకు కాదన్నదనే కోణంలో ఆలోచించరు. నెగెటివ్ ఉద్వేగాన్ని బుర్రనిండా నింపుకొని ఆత్మహత్య దాకా పోతున్నారు. 'నన్ను లవ్ చేయాల్సిందే' అని భయపెడుతున్నారు. 'నో.. చెప్పడం ఆమె హక్కు' అని గ్రహించడం లేదు. రిజెక్షన్, ఫెయిల్యూర్ సాధారణం అని అబ్బాయిలకు తెలియజెప్పాలి. ఆ దిశగానూ మేం కృషి చేస్తున్నాం.

### సఖి.. శిక్షణ

పైన చెప్పిన మూడు క్యాంప్‌లలో పాల్గొన్న అమ్మాయిల్లో ఆసక్తి ఉన్నవాళ్లను 'యంగ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ (సఖి)'కు ఎంపిక చేస్తాం. వివిధ విద్యా సంస్థల్లో శిక్షణ ఇచ్చేందుకు వారిని పంపుతాం. సఖి (వలంటీర్) వయసు, విద్యార్థినుల వయసు ఒకటే కావడం వల్ల వాళ్ల మధ్య ఏర్పడే రిలేషన్‌షిప్ బ్యూటిఫుల్‌గా ఉంటుంది. బిడియం మాయమై పోతుంది. 'అక్కా! క్లాత్ వాడితే అసౌకర్యంగా ఉంది, ఏం చేయాలి?', 'మా పొరుగింటాయన ఇబ్బంది పెడుతున్నాడు. ఎవరికి చెప్పాలి?', 'ఐఏఎస్ కావాలంటే ఏం చదవాలి?'.. ఏ సందేహమైనా నిస్సంకోచంగా ముందుంచుతారు. 'ఏ ప్రశ్న అడగాలన్నా అడగండి. తెలిసినంత చెబుతాను. తెలియనిది తెలుసుకుని చెబుతాను' అని సఖి ప్రోత్సహిస్తుంది. కాలేజ్ సురక్షితమైన ప్రదేశం. కాబట్టి అమ్మాయిలు ఓపెన్ అవుతారు. ఆ ఆవరణలోనే ఏదైనా సమస్య ఉంటే మేనేజ్‌మెంట్ జోక్యాన్ని కోరతాం. ఇలా శిక్షణ గొలుసుకట్టుగా సాగిపోతుంది. మా సఖి నుంచి ఇతర ఆడపిల్లలు కూడా స్ఫూర్తి పొందుతారు. 'ఈ అక్క చదువుకుంటున్నది. కాన్ఫిడెన్స్‌తో ఉన్నది. ధైర్యంగా మాట్లాడుతున్నది. నేనూ ఈ అక్కలా కావాలి' అని మిగతా ఆడపిల్లలు కోరుకుంటారు. ఇలా, ఇప్పటి వరకు రెండున్నర లక్షల మందికి అవగాహన కలిగించాం.

# కూతుర్ని అందంగా ముస్తాబు చేయాలన్న సరదా.. ఆ అమ్మను సెలబ్రెటీగా మార్చేసింది !







బిడ్డ కోసం మొదలుపెట్టిన కుట్టుపనిలో.. ఒక బ్రాండ్ స్థాయికి ఎదిగారు. సినిమాలు చూస్తూ, పత్రికలు తిరగేస్తూ.. వినూత్నమైన దుస్తులు కుట్టారు. ఇప్పుడు సినిమా పాటలకు, టీవీ తారలకు కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తున్నారు. పదో తరగతితో చదువు ఆగిపోయినా.. ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఇమేజ్ సృష్టించుకున్నారు రజితా రాజ్ రావుల. చిన్నప్పుడే, పదో తరగతిలో ఉండగానే నా పెండ్లయ్యింది. వెంటనే తల్లినయ్యాను. నా బిడ్డ నాకు బొమ్మలా తోచేది. ఆటబొమ్మలకు దుస్తులు తొడిగి అందంగా ముస్తాబు చేసినట్టు, కూతుర్ని వింతవింత దుస్తులతో అలంకరించడమే నాకు తెలిసిన ఆటా పాటా. మా అత్తగారి పాత చీరలు కత్తిరించి, చేతితోనే రకరకాల దుస్తులు కుట్టేదాన్ని. మా ఆయన కూడా నాలాగే మురిసిపోయేవాడు. మా అమ్మాయి పెద్దయ్యేకొద్దీ.. లంగా, జాకెట్, గౌన్, ఫ్రాక్స్, లంగా-ఓణీ కుట్టడం మొదలు పెట్టాను. తన కోసమే కుట్టుపని కూడా నేర్చుకున్నాను. పెయింటింగ్స్ అంటే చిన్నప్పటి నుంచీ ఇష్టం. దీంతో పాప దుస్తులపై బొమ్మలేసి సరదా తీర్చుకున్నాను. ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌తోపాటు ఎంబ్రాయిడరీ వర్క్ కూడా మొదలుపెట్టాను. మా ఆయన రైల్వేలో సెక్షన్ ఇంజినీర్‌గా చేసేవాడు. అప్పుడు మేము కాజీ పేటలో ఉండేవాళ్లం. తనకు సీనియర్ సెక్షన్ ఇంజినీర్‌గా ప్రమోషన్ వచ్చింది. సికింద్రాబాద్‌కు బదిలీ చేయడంతో ఇక్కడికి (మల్కాజిగిరి) వచ్చాం. అప్పటికి మా పాప అయిదో తరగతి చదువుతున్నది. తన స్కూల్ డ్రెస్‌లు, ఫ్యాన్సీ డ్రెస్‌లు నేనే కుట్టేదాన్ని. చూసినవాళ్లంతా బాగున్నాయి అనుకునేవారు. తమ పిల్లలకూ కుట్టిపెట్టమని అడిగేవాళ్లు. హైదరాబాద్‌లో ఇంటి ఖర్చులు ఎక్కువ. పాకెట్ మనీ వస్తుంది. కాలక్షేపం కూడా. దీంతో కుట్టడం మొదలుపెట్టాను.

### మ్యాగజైన్లే నా డిజైన్లు

వివిధ పత్రికల్లో కొత్తకొత్త దుస్తులు కనిపించేవి. సినిమా పాటల్లో హీరోయిన్లు వైవిధ్యమైన దుస్తులు ధరించేవారు. అవే నా ఫ్యాషన్ పాఠాలు. అచ్చంగా అలాంటి మెటీరియల్‌ను మార్కెట్లో కొని, మక్కికి మక్కి అదే డిజైన్‌లో డ్రెస్ కుట్టేదాన్ని. నేను కుట్టిన దుస్తులను ఫంక్షన్లు, పండుగలకు ధరించేవారు ఇరుగూపొరుగూ. అలా ఒకరి నుంచి మరొకరు తెలుసుకుని.. ఎక్కడెక్కడి నుంచో వచ్చేవారు. మళ్లీ మళ్లీ కుట్టించుకునేవారు. దీంతో నాకు చేతినిండా పని దొరికింది. ఆదాయం బాగానే ఉండేది. కానీ, వచ్చిన ఆర్డర్లన్నీ కుట్టే తీరిక ఉండేది కాదు. అదే సమయంలో 'అక్కా మాకూ నేర్పించవా ప్లీజ్?' అని అమ్మాయిలు వచ్చేవారు. కాదనలేక, టైలరింగ్ చేస్తూనే టైలర్ ట్రైనర్‌గా మారాను. పిల్లల్ని స్కూల్‌కి పంపాక ఇంటి దగ్గరే టైలరింగ్, ఎంబ్రాయిడరీ క్లాసులు చెప్పాను. ఇరవై సంవత్సరాల నుంచీ శిక్షణ ఇస్తూనే ఉన్నాను. నా దగ్గర నేర్చుకున్న వాళ్లలో కొంతమంది ఇంట్లోనే తమకు కావాల్సినవి కుట్టుకుంటున్నారు. కొంతమంది కుట్టుపనితో తమ కాళ్లపై తాము నిలబడ్డారు. నాలుగు రాళ్లు సంపాదించుకుందామని మొదలుపెట్టిన వ్యాపకం వందలమందికి జీవనాధారం అయ్యింది. ప్రపంచం మారుతున్నది. మార్కెట్ పెరుగుతున్నది. అవసరాలు అధికం అవుతున్నాయి. కాలానికి అనుగుణంగా.. నలుగురు పనివాళ్లను పెట్టుకుని డిజైనర్ డ్రెస్‌లు తయారు చేయాలని నిర్ణయించుకున్నా.

### నేనొక బ్రాండ్

పది లక్షల రూపాయలు రుణం తీసుకుని అయిదేండ్ల క్రితం వర్క్‌షాప్ ప్రారంభించాను. మగ్గం వర్క్, ఎంబ్రాయిడరీ, జర్దోసి, కస్టమైజ్డ్ డిజైన్స్ చేస్తున్నా. మా ఇంట్లో వాళ్ల పేర్లలోని మొదటి ఆంగ్ల అక్షరాలతో 'చోర్స్' అనే బ్రాండ్ సృష్టించాను. డిజైనర్ వేర్ తీసుకువచ్చాను. మొదలుపెట్టిన కొత్తలో బిజినెస్ బాగుండేది. అంతలోనే కరోనా వచ్చింది. వ్యాపారం ఆగిపోయింది. వేలవేల అద్దెలు కట్టాల్సి వచ్చింది. దీంతో బాగా నష్టపోయాను. లాక్‌డౌన్ తర్వాత మళ్లీ పనులు ప్రారంభించాను. అమ్మకాలు మళ్లీ పెరిగాయి. ప్రస్తుతం, పద్నాలుగు మంది పని చేస్తున్నారు.

### సినిమాల్లో నా డ్రెస్

ఏ సినిమా పాటలు చూసి నాలోని నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ పోయానో.. అవే సినిమాల్లో ఇప్పుడు నా డ్రెస్‌లు కనిపిస్తున్నాయి. 'సమ్‌వన్ బిహైండ్' సినిమాలో పాట కోసం మూడు దుస్తులు ఇచ్చాను. టీవీ సీరియల్స్, సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్స్, సక్సెస్ మీట్స్‌లో.. యాంకర్లకు డ్రెస్‌లు డిజైన్ చేసి ఇస్తున్నాను. 'జీవన జ్యోతి', 'జానకి కలగనలేదు' సీరియల్స్‌కు కాస్ట్యూమ్స్ ఇచ్చాను. ఆ పరిచయాలతో, సొంత అవసరాలకూ సీరియల్ నటీమణులు నా దగ్గరికి వస్తున్నారు. ఆ పరిచయాలకు తోడు వాట్సాప్, ఇన్‌స్టా గ్రామ్, గూగుల్‌లో డ్రెస్‌లు ప్రమోట్ చేస్తున్నాను. ఫ్యామిలీ కాంబో, మదర్ అండ్ చైల్డ్ కాంబో, హల్దీ, సంగీత్, బ్రైడల్, ఫొటోషూట్‌కి బాగా డిమాండ్ ఉంది. ఈవెంట్‌కు తగ్గట్టుగా దుస్తులు తీర్చిదిద్ది ఇస్తున్నాను.

### విజయ రహస్యం

కాలాన్ని బట్టి కొత్త కొత్త ఫ్యాషన్లు పరిచయం అవుతూ ఉంటాయి. వాటిని ఫాలో అయితేనే మన పేరు నిలబడుతుంది. ఇదొక్కటే నా విజయ రహస్యం. ఇరుగుపొరుగుతో మొదలైన అమ్మకాలు కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, యూకే, దుబాయ్ దాకా విస్తరించాయి. ఆన్‌లైన్‌లో ఆర్డర్లు తీసుకుని దేశ విదేశాల్లో ఉన్నవాళ్లకు కొరియర్ చేస్తున్నా. నా కస్టమర్లే నా ప్రచారకర్తలుగా మార్కెట్ పెంచారు. గుర్తు చేసుకుంటే ఈ గెలుపు ఎంత ఆనందంగా ఉందో!

# ఈ క్లిప్స్‌తో చిటికెలో మీకు నచ్చిన రకంగా జడ వేసుకోండి!

జడ వేసుకోవడం వచ్చినా రాకపోయినా.. హెయిర్ ట్కస్టైల్ మాత్రం ఫ్యాషన్‌గా ఉండాలని కోరుకుంటారు చాలామంది. ఇష్టం కదా అని రకరకాల జడలు చిటికెలో వేసుకోవడం రావాలంటే కష్టమే. అందుకే అనుకున్నదే తడవుగా ఎవరి జడను వాళ్లే సరికొత్తగా అల్లుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి 'క్లోవర్ డక్‌బిల్ క్లిప్స్'. జడ వేసుకోవడం వచ్చినా రాకపోయినా.. హెయిర్ స్టైల్ మాత్రం ఫ్యాషన్‌గా ఉండాలని కోరుకుంటారు చాలామంది. ఇష్టం కదా అని రకరకాల జడలు చిటికెలో వేసుకోవడం రావాలంటే కష్టమే. అందుకే అనుకున్నదే తడవుగా ఎవరి జడను వాళ్లే సరికొత్తగా అల్లుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి 'క్లోవర్ డక్‌బిల్ క్లిప్స్'. ఒక పొడవైన క్లిప్‌లో మూడు, నాలుగు చిన్న క్లిప్పులు ఉంటాయి. పెద్ద క్లిప్పును జుట్టుకు పెట్టాక, పైన పాయలను తీసి మెలివేసి ఈ చిన్న క్లిప్పులలో పెట్టవచ్చు. జుట్టు ముందు భాగంలో ఈ తరహా క్లిప్‌తో ఓ పక్కగా జడ వేసుకుంటే, మరో క్లిప్ అందంగా కనిపించడంతో పాటు అందులోని పాయలు వెరైటీగా అనిపిస్తాయి. కొత్త రకం జడను తలపిస్తాయి. ఈ జడపిన్నును వెనకవైపు పెడితే ఫ్రెంచ్ ప్లెయిట్ తరహాలో జడ అల్లుకోవచ్చు. అలాగే చిన్న చిన్న జడలు అల్లి ఈ చిన్న క్లిప్పుల్లో అమర్చినా వెరైటీ తలకట్టు ఆవిష్కృతం అవుతుంది. ఇదే తరహాలో హెయిర్ బ్యాండ్లూ తయారవుతున్నాయి. అంటే సాధారణ హెయిర్ బ్యాండ్‌లాగే దీన్నీ పెట్టుకోవచ్చు. బ్యాండ్ పైన చుట్టూ చిన్న చిన్న క్లిప్పులు ఉంటాయి. ఈ 'క్లిప్ హెయిర్ బ్యాండ్' లోపల వెంట్రుకలను పాయలు చేసి పెడితే విభిన్నమైన లుక్ మన సొంతం అవుతుంది.



# కన్నవారు దూరమైన ఎల్‌జీబీటీ బిడ్డలెందరికో ఇప్పుడామె అమ్మ !

'నేను.. గే' అని కొడుకు చెబితే..'నువ్వు ఎవరైతేనేం.. నా బిడ్డవే' అంటూ ఆ తల్లి అండగా నిలిచింది. 'ఇక్కడ అవమానాలుంటాయ్. దేశం వదిలి వెళ్లిపో' అని తల్లి హెచ్చరిస్తే..'నా హక్కుల కోసం ఇక్కడే పోరాడతా' అన్నాడా కొడుకు. 'ఆ పోరాటానికి నేను మద్దతుగా నడుస్తా' అని మాటిచ్చింది తల్లి. ఇరుగు పొరుగు హేళన చేసినా, బంధుమిత్రులు అంగీకరించకున్నా తన బిడ్డను పై చదువులకు ప్రోత్సహించింది. ఆ అమ్మ పేరు ముకుంద మాల. కన్నవారు దూరమైన ఎల్‌జీబీటీ బిడ్డలెందరికో ఇప్పుడామే అమ్మ! ఆ తల్లి అంతరంగం..నేను ఒక బహుళజాతి కంపెనీలో ఉన్నత ఉద్యోగిని. చదువుకునే రోజుల్లో (విశాఖపట్నంలో) రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యురాలిని కూడా. హాస్పిటల్స్‌కు వెళ్లి రక్తం అవసరం ఉన్న పేషెంట్స్ గురించి జనానికి ఉత్తరాలు రాసేవాళ్లం. కుష్ఠ వ్యాధిగ్రస్తులకు ఆహారం అందించేవాళ్లం. ఆ తర్వాత, ఉద్యోగం చేస్తూనే సమాజానికి కొంత సమయం కేటాయించాను. నా వంతుగా హెచ్ఐవీ బాధిత పిల్లలకు పౌష్టికాహారం, మందులు ఇప్పించాను. స్కూల్ ఫీజులు కట్టాను. హోమ్స్‌లోని పిల్లలకు ఏ సమస్య వచ్చినా వాటిని తీర్చడా నికి నిర్వాహకులకు సాయపడ్డాను. ఆ పిల్లలు అందరిలా పెరగాలి. మంచి పౌరులు కావాలన్నది నా కోరిక. ఉద్యోగం కారణంగా ఏదైనా ఎన్జీవోలో పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకునే అవకాశం లేదు. నా అవసరం ఉన్న సంస్థలతో కలిసి ప్రయాణిస్తున్నాను.



### సమస్య కాదు.. సహజం

ఓ రోజు మా అబ్బాయి తనే ముందుకొచ్చి. 'నేను గే' అని చెప్పాడు. అప్పుడు, నేను భయపడలేదు. ఏమవుతాడో అని ఆందోళన చెందలేదు. 'నువ్వు నా బిడ్డ. తప్పక నిన్ను సపోర్ట్ చేస్తాను' అని ధైర్యం చెప్పాను. ఇక్కడ అర్థం చేసుకునే జనం ఉండరు కాబట్టి దేశం వదిలి వెళ్లిపొమ్మన్నాను. 'లేదు. నా హక్కుల కోసం ఇక్కడే పోరాడతా' అన్నాడు. నా బిడ్డ పోరాటానికి నేను మద్దతుగా నడిచాను. 2012 నుంచి ఎల్‌జీబీటీ కమ్యూనిటీ నిర్వహించే ప్రతి 'ప్రైడ్ మార్చ్'లో మా బాబుతో కలిసి పాల్గొన్నాను. అప్పటి నుంచీ మా అబ్బాయిని సపోర్ట్ చేయడమే కాదు, తనలాంటి వాళ్లందరి కోసం పని చేయడం మొదలు పెట్టాను. ఎవరూ లైంగికతను ఎంచుకుని పుట్టరు. లైంగికత పుట్టుకంత సహజం. గేగా ఉండాలనుకోవడం తన ఇష్టం. తన ఆలోచనలను బలవంతంగా మార్చాలని నేను కనుక అనుకుని ఉంటే, వాడి జీవితం దారి తప్పేది. ఇదేమీ తప్పుకాదు. ప్రపంచం నెమ్మదిగా అర్థం చేసుకుంటున్నది. సమాజం లేకపోయినా బతకొచ్చేమో కానీ బిడ్డ లేకుండా బతకలేను. నేను లేకపోతే నా బిడ్డ బతకలేడు. అందుకే బిడ్డే నా మొదటి ప్రాధాన్యం. మా ఆయన నన్ను సపోర్ట్ చేశారు. కాబట్టే నా బిడ్డ చదువు ఆగిపోలేదు. ఎంబీబీఎస్ చదివి, మాస్టర్ ఆఫ్ సర్జన్ చేశాడు. ఇప్పుడు అమెరికాలో వైద్య శాస్త్రంలో పీహెచ్‌డీ చేస్తున్నాడు.

### సర్కారు భరోసా

మారుతున్న సమాజానికి తగ్గట్టే ప్రభుత్వాల్లోనూ మార్పులు వస్తున్నాయి. చట్టాలు మారుతున్నాయి. స్వలింగ సంపర్కాన్ని నేరంగా పరిగణించే ఐపీసీ సెక్షన్ 377ను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. దీనిని రద్దు చేయడం లేదా సవరించడం మంచిదని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఎల్‌జీబీటీ చట్టం వచ్చాక స్త్రీ, శిశు సంక్షేమ శాఖ వాళ్లను కలిశాం. తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా ఉండటంతో.. ఆ శాఖ కమిషనర్ జనపనార బ్యాగుల తయారీలో శిక్షణ ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ట్రాన్స్ కమ్యూనిటీకి చెందిన వాళ్లకు భోజనంతో పాటు నెలకు రూ. 15,600 ఇచ్చి జూట్ బ్యాగుల తయారీలో శిక్షణ అందిస్తున్నారు. రెండో బ్యాచ్ శిక్షణ కొనసాగుతున్నది. 'తెలంగాణ స్టేట్ ట్రాన్స్‌జెండర్స్ వెల్ఫేర్ బోర్డ్'లో సభ్యురాలిగా ప్రభుత్వ దవాఖానాల్లో ట్రాన్స్‌జెండర్స్‌కు వైద్య సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాను. నా బిడ్డకు ఇంట్లో మద్దతు లభించడం వల్లే అమెరికా వెళ్లి పీహెచ్‌డీ చేస్తున్నాడు. అందరికీ ఇలాంటి భరోసా లభించాలి. అప్పుడే ప్రయోజకులవుతారు. ధైర్యంగా సమాజంలో బతుకుతారు. ఇప్పుడు,ఆ వైపుగానే నా ప్రయాణం.

### మార్పు కోసం పోరాటం

ఏ తల్లికైనా కన్నబిడ్డల మీద ప్రేమ ఉంటుంది. కానీ గే, లెస్బియన్, ట్రాన్స్ జెండర్స్ తల్లి సమాజానికి భయపడుతుంది. బిడ్డల్నీ భయపెడుతుంది. తల్లిదండ్రుల మద్దతు దొరికితే.. ఆ పిల్లలకు మంచి భవిష్యత్ ఉంటుంది. జీవితంలో నిలదొక్కుకోగలరు. పిల్లలు తమ కోరిక ప్రకారం కాకుండా.. ఇంట్లో వాళ్ల ఇష్టప్రకారమే దుస్తులు వేసుకోవాల్సి వస్తున్నది. అలంకరణ చేసుకోవాల్సి వస్తున్నది. అవమానాలు, భయాల వల్ల ఇల్లు వదిలి పోతున్నారు. దీంతో చదువు ఆగిపోతుంది. ఉద్యోగం రాదు. జీవితంలో స్థిరపడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాళ్ల మనసెరిగిన దాన్ని కాబట్టే.. హెచ్ఐవీ బాధిత పిల్లలు, వృద్ధులు, అనాథలకు సాయపడినట్టే వీళ్లకూ అండగా నిలబడ్డాను. ఇల్లు విడిచిన వాళ్లకు కమ్యూనిటీ ద్వారా ఆశ్రయం కల్పిస్తున్నా. చదువుకోడానికి సాయం చేస్తున్నా. ఉద్యోగాలు ఇప్పిస్తున్నా. పదేండ్ల క్రితమే డిప్యూటీ మేనేజర్‌గా రిటైర్ అయ్యాను. దీంతో వీళ్ల కోసం ఎక్కువ సమయం కేటాయిస్తున్నాను. ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్య సహాయం చేస్తున్నాను. చదువుకుంటానంటే అందుకూ తగిన ఏర్పాట్లు చేస్తాను.

# యువతుల మనసు దోచుకుంటున్న ఫేస్ జువెలరీ..



ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత. ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత. నగుమోము చూడాలంటే కాలేజీ గేటు ముందు కాసేపు నిలబడితే చాలు. అదే నగమోము చూడాలంటే ఫ్యాషన్ దారుల్లో వెళ్లాల్సిందే. అప్పుడే, అటుగా నడిచే ఫ్యాషన్ ట్రెండ్ల గురించి తెలుస్తుంది. కొత్తదనం ఏమిటన్నది బ్లాక్ బోర్డు మీద చెప్పినంత చక్కగా బోధపడుతుంది. అందులోనూ సాఫ్ట్‌వేర్‌లా ఫ్యాషన్ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుందాయె! అందుకే, కాస్త ఫ్యాషన్ టేస్ట్ ఉన్నవాళ్లకు ఈ ఫేస్ జువెలరీ గురించి తెలిసే ఉంటుంది! సాధారణ డిజైన్లకు భిన్నంగా ఫంకీగా కనిపిస్తాయివి. జీన్స్, టీషర్ట్‌తో పాటు కుర్తీల మీదికీ నప్పుతాయి. ప్లాస్టిక్, సిరామిక్, క్లేలాంటి వాటితో పాటు బంగారం, వెండి తదితర ఖరీదైన లోహాలతోనూ ఈ జువెలరీ తయారు చేస్తున్నారు. రెండు వైపులా ఒకే రకమైన అమ్మాయి మోముతో వచ్చేవి కొన్నయితే, రాజు-రాణి, అబ్బాయి-అమ్మాయి%ా% ఇలా రెండు చెవులకూ వేరు వేరు ముఖాలతో తయారవుతున్నవి కొన్ని. నల్లపూసల్లోనూ, సన్నని చెయిన్లకు వేసుకునేలానూ ఈ లాకెట్లు రూపొందిస్తున్నారు.